ఇంటర్‌నెట్‌లో
'ఇంద్రప్రభ'
www.indraprabha.com
వెబ్‌సైట్ ద్వారా చూడవచ్చు. ఆన్‌లైన్ ద్వారా ప్రకటనలను ఇచ్చేందుకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్
73864 93385
email :indraprabhaknr@gmail.com

నవతరం తెలుగు దినపత్రిక
# ఇంద్రప్రభ
నిజం మా ఆయుధం

## విలేకరులు కావలెను

ఇంద్రప్రభ దినపత్రిక తెలుగు రాష్ట్రాలల్లో, జిల్లాల్లో, మండలాల వారిగా, విలేకరులు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు, తెలుగు భాషా పరిజ్ఞానం కల్గి ఉండి, సామాజిక పరిసర ప్రాంతాలపై అవగాహన కల్గి ఉండి వాక్‌చాతుర్యం గల అభ్యర్థులకు విలేకరులుగా పనిచేయుటకు అవకాశం కల్పిస్తున్నాం

ఎడిటర్: బోనాల తిరుమల్ 73864 93385

: Published at karimnagar, Circulated in: Telangana    శనివారం 11-04-2026 సంపుటి : 15, సంచిక :287    పేజీలు. 8, వెల రూ. 3

# తెలంగాణ రైతులకు శుభవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా రెండో విడత నిధుల పంపిణీకి ముహూర్తం ఖరారు చేస్తోంది. యాసంగి సీజన్ పనులు ముమ్మరంగా సాగుతున్న వేళ, ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఈ వార్త పెద్ద ఊరటనిస్తోంది. యాసంగి సీజన్‌కు సంబంధించి ఇప్పటికే మొదటి దఫా నిధులను ప్రభుత్వం విజయవంతంగా రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఎకరం లోపు భూమి ఉన్న సుమారు 68.89 లక్షల మంది రైతులకు రూ.3,446.94 కోట్లను పంపిణీ చేసిన ప్రభుత్వం, ఇప్పుడు రెండో విడతపై దృష్టి సారించింది. తాజా సమాచారం ప్రకారం, ఐదెకరాల లోపు భూమి ఉన్న రైతులకు ఈ నెల 22వ తేదీ లోపు రెండో విడత నిధులు జమ కానున్నాయి. ఇక మిగిలిన రైతులకు నెలాఖరుకల్లా మూడో విడత నిధులను పంపిణీ చేసి, యాసంగి కోటా మొత్తాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.రాష్ట్ర ఖజానాపై వేతనాలు, ఇతర సబ్సిడీల భారం ఉన్నప్పటికీ, రైతు భరోసాకు నిధుల కొరత లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. దీని కోసం బహిరంగ మార్కెట్ నుంచి భారీగా రుణాలు సేకరిస్తోంది. ఈ నెల 7వ తేదీన రూ.3,900 కోట్లు తీసుకోగా, ఈ నెల 21న మరో రూ.3,000 కోట్లను అప్పుగా సేకరించనుంది. ఇలా సేకరించిన మొత్తం రూ.6,900 కోట్లలో సుమారు రూ.4,000 కోట్లను నేరుగా రెండో విడత పంపిణీకి కేటాయించనున్నారు. సీజన్ అంతటికీ కలిపి సుమారు రూ.9,000 కోట్లకు పైగా నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.రైతాంగానికి అండగా ప్రభుత్వ నిర్ణయంయాసంగి పంటలు చేతికొచ్చే సమయానికి పెట్టుబడి సాయం అందడం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వ్యవసాయ శాఖ భావిస్తోంది. గత ప్రభుత్వాల హయాంలో కంటే ఈసారి నిధుల పంపిణీని మరింత పారదర్శకగా, విడతల వారీగా నిర్వహిస్తున్నారు. సాగులో ఉన్న ప్రతి రైతుకూ లబ్ధి చేకూరాలనే ఉద్దేశంతో డేటాబేస్‌ను సరిచూసి మరీ నిధులు విడుదల చేస్తున్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతు కుటుంబాల్లో మళ్ళీ ఆశలు చిగురించాయి.

## సన్న వడ్లకు రూ. 500 బోనస్: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



రైతు సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దానికి సంబంధించిన నగదును కేవలం వారం రోజుల్లోనే నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని ఆయన ప్రకటించారు. గత ప్రభుత్వ పాలనలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగిస్తూ, పారదర్శకమైన చెల్లింపుల వ్యవస్థను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల అన్నదాతలకు ఆర్థికంగా ఎంతో ఊరట లభిస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.ధరణి పోర్టల్ వల్ల రైతులు పడ్డ కష్టాలను దృష్టిలో ఉంచుకుని, దాని స్థానంలో మరింత మెరుగైన 'భూ భారతి' వ్యవస్థను తీసుకువచ్చినట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.80 లక్షల మంది రైతులకు కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేశామని ఆయన గుర్తు చేశారు. వీటితో పాటు సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలుకు రూ. 500 అదనపు బోనస్ అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం సేకరించిన ఈ సన్న బియ్యాన్ని రేషన్ ద్వారా పేద ప్రజలకు పంపిణీ చేస్తామని, తద్వారా సామాన్యులకు నాణ్యమైన ఆహారం అందుతుందని వివరించారు.తెలుగు వార్తల సేవ రాజకీయ విమర్శలకు కౌంటర్‌ప్రతిపక్ష నేతలు చేసే విమర్శలపై మంత్రి పొంగులేటి ఘాటుగా స్పందించారు. కేవలం రాజకీయ ఉనికి కోసమే కొందరు ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని, ఇటువంటి తాటాకు చప్పుళ్లకు తాము బెదరబోమని హెచ్చరించారు. నాదర్‌గుల్ భూముల వ్యవహారంలో వస్తున్న ఆరోపణలను కొట్టిపారేస్తూ, పేదల సంక్షేమమే తమ అంతిమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం ఉందని, భవిష్యత్తులో కూడా ఇందిరమ్మ పాలననే ప్రజలు కోరుకుంటారని ఆయన దీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

## ఈసారి సరికొత్త రంగులో
### 'ఇందిరమ్మ చీరలు' పంపిణీ



తెలంగాణలోని మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరోసారి శుభవార్త అందించింది. గతేడాది ప్రారంభించిన 'ఇందిరమ్మ చీరల' పంపిణీ పథకాన్ని ఈ ఏడాది కూడా ఘనంగా కొనసాగించాలని నిర్ణయించింది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని సుమారు కోటి మంది మహిళలకు లబ్ధి చేకూరనుంది.కొత్త రంగు.. సరికొత్త డిజైన్ గతేడాది ప్రభుత్వం నీలం రంగు చీరలను పంపిణీ చేయగా, ఈ ఏడాది మహిళల అభిరుచికి తగ్గట్టుగా మార్పులు చేసింది.ఈ ఏడాది మహిళల కోసం ఆకర్షణీయమైన చిలకపచ్చ (ఘుతీతీశ్‌ +తీవవఅ) రంగును ప్రభుత్వం ఖరారు చేసింది.కోటి చీరల తయారీ కోసం సెర్ప్ (ూజు=ూ) ఇప్పటికే టెస్కోకి (ుజుూజూ) రూ. 450 కోట్లు కేటాయించి ఆర్డర్ ఇచ్చింది. దీనివల్ల రాష్ట్రంలోని నేత కార్మికులకు కూడా ఉపాధి లభించనుంది.ఈ చీరలను అక్టోబరు నాటికి జయంతిని పురస్కరించుకుని నవంబరు 19న రాష్ట్రవ్యాప్తంగా ఈ చీరల పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.సిరిసిల్ల, వరంగల్, హనుమకొండ, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాలలో నేత కార్మికులకు ఈ చీరల తయారీ బాధ్యతను అప్పగించనున్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు 2.1 శాతం డీఏ పెంపు : మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ు+ూ=ుజ) ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం కరువు భత్యాన్ని ప్రకటించింది. ఈ ఏడాదిలో సంస్థ ఉద్యోగులకు జనవరిలో ఇవ్వాల్సిన డీఏను (ణూ) అందజేస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. శుక్రవారం సంస్థ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వై. నాగిరెడ్డి , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమార 38 వేల మందికి పైగా ఆర్టీసీ సిబ్బందికి లబ్ధి చేకూరనుంది.ప్రస్తుతం ఆర్టీసీ ఉద్యోగులకు 50.7 శాతం డీఏ అందుతుండగా, తాజాగా 2.1 శాతాన్ని పెంచారు. దీనితో మొత్తం డీఏ 52.8 శాతానికి చేరింది. ఈ పెంపు జనవరి 1, 2026 నుండి అమల్లోకి వస్తుందని మంత్రి స్పష్టం చేశారు. గత మూడు నెలలకు (జనవరి, ఫిబ్రవరి, మార్చి) సంబంధించిన బకాయిలను ఏప్రిల్ నెల జీతంతో పాటు ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ పెంపు వల్ల సంస్థపై ప్రతి నెలా రూ. 2.82 కోట్ల మేర ఆర్థిక భారం పడనుంది.గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న డీఏలను ఈ ప్రభుత్వం వరుసగా విడుదల చేస్తూ వస్తోంది. 2024 మే నెలలో ూూ-2017 అమలు చేసిన తర్వాత, తాజాగా ఈ 2.1 శాతం డీఏను కూడా మంజూరు చేయడంతో, ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏ బకాయిలన్నీ పూర్తయ్యాయని మంత్రి పేర్కొన్నారు. గత ఏడాది జూలై 2025లో కూడా ప్రభుత్వం 2.1 శాతం డీఏను పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కార్మికుల సంక్షేమమే ధ్యేయం : మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజా పాలన ప్రభుత్వం మొదటి నుండి ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. డీఏ పెంపుతో పాటు అంతకుముందు పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు చేపట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాక త్రిసభ్య కమిటీ ద్వారా దీర్ఘకాలంగా విధులకు దూరమైన వారిని తిరిగి తీసుకోవడం, కార్మికుల ఆరోగ్య సంరక్షణ కోసం ఆర్టీసీ ఆసుపత్రిని ఆధునీకరించడం జరిగిందన్నారు. సంస్థలో ఖాళీలను భర్తీ చేసేందుకు కూడా నియామకాల చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.



## నా ఎదుగుదలను చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు : జర్నలిస్టు చిలువేరి నర్సయ్య

మంచిర్యాల,ఏప్రిల్ 10(ఇంద్రప్రభ ) నా ఎదుగుదలను చూసి ఓర్వలేకనే తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, అందులో ఎలాంటి వాస్తవం లేదని మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ విలేకరి చిలువేరి నర్సయ్య స్పష్టం చేశారు. శుక్రవారం నర్సయ్య మాట్లాడుతూ ఇటీవలే తనపై ఓ పత్రికలో ప్రచురితమైన వార్తలు ఈ పత్రికలో ప్రచురితం చేశాడని, వాస్తవాలు తెలుసుకోకుండా తనపై, తన కుమారుడిపై అక్రమ ఆస్తులు సంపాదించారని, కేవలం విలేకరి పేరుతోనే ఆస్తులు సంపాదించడం సాధ్యమవుతుందా అని ప్రశ్నించారు. తాను గత 30 సంవత్సరాలుగా వివిధ పత్రికలలో జర్నలిస్టుగా పనిచేస్తూ 25 సంవత్సరాలుగా ఏకధాటిగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఉంటూ జన్నారంలో అందరి సహకారంతో ప్రెస్ క్లబ్ కు నాలుగు గుంటల భూమి సంపాదించానని అంతేగాకుండా ఎమ్మెల్యేల సహకారంతో 14 లక్షల రూపాయలు మంజూరు చేయించి భవనం నిర్మించడం జరిగిందని తెలిపారు. ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మార్చి 6న ఎన్నిక చేసుకుంటే అధ్యక్షున్ని తొలగించినట్లు పత్రికల్లో ప్రచురితమైన వార్త శుద్ధ అబద్ధమన్నారు. ఎప్పటికీ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడుతానని, పదవి ఉన్నా లేకున్నా పని చేస్తానని అన్నారు. మా తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తులను అమ్ముకొని ఇక్కడ ఇల్లు కట్టుకుంటే జీర్ణించుకోలేని కొందరు



అక్రమ సంపాదన అంటూ ప్రచారం చేస్తున్నారని, అలాంటి వారిపై చట్ట ప్రకారంగా ముందుకు సాగుతానన్నారు.

## బకాయిల భారంతో 'విద్య'కు దారేది



భారతదేశ చరిత్రలో విద్య అనేది కేవలం జ్ఞానాన్ని అందించే సాధనం మాత్రమే కాదు, అది అధి కారాన్ని, అవకాశాలను, సమానత్వా న్ని నిర్ణయించే అత్యంత ప్రభావవం తమైన ఆయుధంగా పనిచేసింది. కానీ ఈ ఆయుధం అందరికీ సమానంగా అందలేదు. శతాబ్దాలుగా వర్ణవ్యవస్థ కట్టుబాట్లలో బంధించబడిన బహు జనవర్గాలు, ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ సమాజాలు, విద్య అనే హక్కు నుండి దూరం చేయబడ్డాయి. అస్పృశ్యత, అంటరానితనం వంటి అమానుష ఆచారాలు కేవలం వారి గౌరవాన్ని మాత్ర మే కాదు, వారి భవిష్యత్తును కూడా కట్టడి చేశాయి. ఈ చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దడానికి భారత రాజ్యాంగం ఒక మహత్తర సాధనంగా అవతరించింది. రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ స్పష్టంగా గుర్తించిన విషయం ఏమి టంటే, సమాజంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న అసమాన తలను కేవలం చట్టపరమైన సమానత్వంతోనే తొలగించలే మని, అందుకే రాజ్యాంగంలో ప్రత్యేక నిబంధనలు చేర్చి అణగారిన వర్గాల విద్యా, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యతఇచ్చారు. ఆర్టికల్ 21ఎ ద్వారా విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించడం, ఆర్టికల్ 46 ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభివృద్ధికి రాష్ట్రం ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొనడం, ఈ నిబంధనలన్నీ చారిత్రక అన్యాయాలను సరిదిద్దడానికే ఉద్దే శించబడ్డాయి. అయితే, రాజ్యాంగంలో ఉన్న ఈ గొప్ప ఆలో చనలు వాస్తవ జీవితంలో ఎంతవరకు అమలవుతున్నాయ న్న ప్రశ్న నేటికీ నిలిచే ఉంది.

## యుద్ధోన్మాదం వీడండి.. శాంతివైపు అడుగులేయండి

పర్యావరణ పరిరక్షణ, కృత్రిమ మేధ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన సద్వినియోగం, ఉపాధి పరిరక్షణ వంటి మానవాళి మౌలిక సమస్యలపై సునిశితమైన దృష్టి పెట్టాల్సిన కీలక నేపథ్యంలో, గత నెల రోజులకు పైగా అమెరికా, ఇజ్రాయిల్ ఒక ప్రక్క, మరోవైపు ఇరాన్ కొనసా గిస్తున్న అమానుష యుద్ధం ఫలితంగా ప్రపంచ దేశాలపై తీవ్రమైన దుష్ప్రభావం పడింది. ఎటువంటి యుద్ధంలోనైనా ఇరు ప్రక్కల వినాశనం తప్ప, ఏ ఒక్కరికీ విజయం మాత్రం దక్కదని, పరాజితులు తప్ప, యుద్ధాల్లో చివరకు విజేతలు ఎవరూ ఉండరని చరిత్రలో ఎన్నో సందర్భాల్లో స్పష్టంగా రుజువైంది. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌అనుసరిస్తున్న అహంకారపూరిత వైఖరి మాత్రమే ఈ యుద్ధానికి ముఖ్యకారణం అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇప్పటికే పాలస్తీనాలోని ప్రాంతాలపై గత రెండేళ్లకు పైగా మారణహోమం సాగిస్తున్న ఇజ్రాయిల్, అమెరికాకు వంతపాడుతూ ఈ యుద్ధంలో మరో భాగస్వామిగా ఉంది. ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్ట్ (ఐ.సి.సి) ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును ఒక యుద్ధ నేరస్తునిగా ఇప్పటికే ప్రకటించింది. ట్రంప్ వలలో చిక్కుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించిన నాటో దేశాలను తప్పనిసరిగా అభినందిం చాలి. ఇరాన్పై తప్పుడు ఆరోపణలతో, అవివేకమైన అంచ నాలతో యుద్ధబరిలోకి ఏకపక్షంగా దిగిన ట్రంప్ ఇప్పుడు దికు తోచని సంకట స్థితితో సతమతమవుతున్నాడు. అసలు ఏ లక్ష్య



సాధనకు యుద్ధం మొదలు పెట్టాడో అర్థం కాని అయోమయ స్థితికి ట్రంప్ నెట్టబడ్డాడు. చివరకు తన సొంత దేశమైన అమెరికా ప్రజల తీవ్ర ఆగ్రహానికి ఆయన గురయ్యారు. మితిమీరిన ఆయన యుద్ధకాంక్షను అమెరికన్ కాంగ్రెస్ కూడా తప్పు పట్టింది. యుద్ధ ప్రభావాన్ని చర్చిం చిన బ్రిటిష్ పార్లమెంట్ కూడా మిత్ర దేశమైన అమెరికాకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. ఐక్యరాజ్య సమితి చేసిన పలు తీర్మానాలను, అంతర్జాతీయ న్యాయ సూత్రా లను అమెరికా ఉల్లంఘింస్తోంది. అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధాన్ని ప్రారంభిస్తే, యుద్ధాన్ని మాత్రం తామే ముగి స్తామని ఇరాన్దీమాగా చెబుతోంది. ఇరాన్ పై ఆకస్మికంగా, అన్యాయంగా యుద్ధాన్ని ప్రారంభించిన ట్రంప్, గడియ గడియకో మాట చెబుతూ, రోజుకొక విధానం అనుసరిస్తున్నాడు. ఇరాన్ను మళ్లీ రాతియుగంలోకి పంపిస్తామని బెదిరిస్తున్నాడు. ఇరాన్ పై దాడి చేసి వందల మంది పిల్లలను చంపేయడం వర్ణించలేని కిరాతక చర్య. మొత్తం యుద్ధంలో ఇరుపక్షాల వైపు చమురు క్షేత్రాలు, మిలటరీ కేంద్రాలు, ఆసుపత్రులు, విద్యుత్ప్లాంట్లు, పాఠ శాలలు, వంతెనల వంటి కీలక కేంద్రాలుధ్వంసమవుతు న్నాయి. ఇరాన్ శక్తియుక్తుల్ని తక్కువగా అంచనా వేయడమే ట్రంప్ అహంకారానికి, అనాలోచిత వైఖరికి నిదర్శనం. చరిత్రను విశ్లేషిస్తే, అమెరికా ఎటువంటి గుణపాఠాలు నేటికీ నేర్చుకోలేదని అర్థమవుతోంది. గతంలో చిలీ, లిబియా, ఇరాక్ వంటి దేశాలకు సంబంధించి అమెరికా అత్యంత దుర్మార్గంగా వ్యవహరించింది. వియత్నాం చేతుల్లో ఘోరంగా దెబ్బతింది. వెనిజువేలా అధ్యక్షుడు మదురోను అర్థరాత్రి వేళ అక్రమ పద్ధతుల్లో కిడ్నాప్ చేసి ఆయన్ను బంధించి అమెరికాకు తరలించడం దేశాల సార్వభౌమాధికారంపై దాడి చేయడమే. అర్థంపర్థం లేనివిధంగా పలు దేశాలపై ట్రంప్ భారీ సుంకాలు విధించడం కూడా ఆర్థిక అగ్రవాదమే. ఒక రకంగా అదీ యుద్ధమే.

# ఎక్స్‌కిరణాల ఆవిష్కర్త రాంట్జెన్



అంతర్జాతీయ రేడియాలజి దినోత్సవం, ప్రతి సంవత్సరం నవంబరు 8న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతోంది. ఆధునిక ఆరోగ్య సంరక్షణలో రోగ లక్షణాల సూచిక పాత్రను ప్రోత్సహించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు.ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 200లకు పైగా జాతీయ, ఇతర సంస్థలు ఈ అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవాన్ని జరుపుకుంటాయి. విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ ఎక్స్-రే కనుగొన్న నవంబర్ 8 వ తేదీనే రేడియాలజీ దినోత్సవం జరపాలని 2011, నవంబరు 28న చికాగోలో జరిగిన రేడియోలాజికల్ సొసైటీ ఆఫ్ నార్త్ అమెరికా వార్షిక సమావేశంలో మూడు వ్యవస్థాపక సంఘాలు నవంబరు 8వ తేదీని అధికారికంగా ధృవీకరించాయి. అలా రాంట్జెన్ ఎక్స్-రేను కనుగొన్న రోజును పురస్కరించుకొని ఈ దినోత్సవం జరుప బడుతోంది. సంచలనాత్మక శాస్త్రీయ ఆవిష్కరణలకు స్వర్ణ యుగంమైన19 వ శతాబ్దంలో రోగ నిర్ధారణకు కొత్త ఒరవడిని సృష్టించి, ప్రపంచంలో వైద్య రంగంలో రోగ నిర్ధారణకు (రేడియోగ్రఫీ), రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స్ కిరణాలను కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్త విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్. ఆయన కనుగొన్న ఎక్స్ కిరణాలు వైద్యరంగం లోనె కాక భద్రతా రంగంలో ఉపయోగ పడుతున్నాయి.

విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ (మార్చి 27,1845 – 1923 ఫిబ్రవరి 10) జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. 1895 నవంబరు 8 న విద్యుదయస్కాంత తరంగాలలో వివిధ తరంగ దైర్ఘ్యలుల అవధులలో గల ఎక్స్- కిరణాలను కనుగొన్నాడు. ఈ పరిశోధన వల్ల 1991 లో భౌతిక శాస్త్రంలో మొదటి సారి నోబెల్ బహుమతి పొందాడు. ఆయన చేసిన కృషికి గాను ఆవర్తన పట్టిక లో 111 పరమాణు సంఖ్య గల మూలకానికి రాంట్ జీనియమ్ అనిపేరు పెట్టి గౌరవించారు. రాంట్జన్ 1845 మార్చి 27 న జర్మనీలోని లెన్నెస్ లో జన్మించాడు. ఈయన తండ్రి ఒక రైతు. తల్లి ఒక డచ్ మహిళ. హాలెండ్ లో విద్యాభ్యాసం జరిగింది. 1865 లో యుట్రెచ్ యూనివర్సిటీ లో చేరుటకు ప్రయత్నాలు ప్రారంభించాడు. కాని జూరిచ్ లో గల ఫెడెరల్ పాలిటెక్నిక్ సంస్థ లో చేరి పరీక్షలను ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడ మెకానికల్ ఇంజనీరుగా చేరాడు. 1869 లో తత్వ శాస్త్రములో జూరిచ్ విశ్వ విద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందాడు. ఆ విశ్వ విద్యాలయంలో ప్రముఖ ప్రొపెసర్ అయిన ఆగస్టు కుండ్త్ కు ప్రియమైన శిష్యుడయ్యాడు.

1874 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో అద్యాపకునిగా నియమించ బడ్డాడు. 1875 లో హొహెనీం విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ గా, తర్వాత 1876 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో మరల అద్యాపకునిగా, 1888 లో గీసన్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా, తర్వాత వుర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో విధులు నిర్వర్తించాడు. 1900 లో ప్రభుత్వ అభ్యర్ధనపై మంచ్ యూనివర్సిటీలో చేరాడు. ఆయన కుటుంబం యు.ఎస్.ఎకు వలస వెళ్ళాలని నిర్ణయించు కున్నారు. న్యూయార్క్ లో కొలంబియా యూనివర్సిటీ వారు అవకాశం యిచ్చినప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా తన శేష జీవితాన్ని మునిచ్ నందే గడిపాడు. 1895 వరకు ఉత్సర్గనాళ ప్రయోగాలలో హెర్ట్జ్, జాన్ హిటార్ఫ్, విలియం క్రూక్స్, టెస్లా,లీనార్డో లతో పని చేశాడు. ఎక్స్ కిరణాలను రాయింట్ జన్ కిరణాలని అంటారు. కాని రాంట్జెన్ స్వయంగా వాటిని ఎక్స్ కిరణాలని పిలిచాడు. ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు కృతజ్ఞతగా ఆయనకు 1901 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభ్యమయింది. ఈ ఎక్స్ రే వెనుక ఎంతో ఆసక్తి కరమైన కథ ఉంది.

రాయింట్ జన్ కేథోడ్ రే ట్యూబ్ (శూన్య గాజు నాళం) తో పరిశోధనలు చేసేవాడు. గది అంతా చీకటిగా ఉన్నప్పుడు యీ ట్యూబ్ గుండా కాంతి కిరణాలను పంపడం జరిగింది. పైగా ట్యూబ్ చుట్టూ నల్లని కాగితాన్ని కాంతి కిరణాలు ఏ కొంచెం కూడా వెలువడ కుండా కప్పి ఉంచాడు. ఇలా చేసినప్పటికి కాథోడ్ ట్యూబ్ కు సమీపంలో ఉన్న బేరియం ప్లాటినో సైనైడ్ స్పటికం వింత మెరుపులతో ప్రకాశించ సాగింది. నల్లటి కాగితాన్ని కప్పి ఉంచినప్పటికీ కాథోడ్ ట్యూబ్ నుంచి ఏవో అజ్ఞాత కిరణాలు వెలువడి బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం మీద పడి అది మెరిసేటట్లు చేసిందని ఆయన ఊహించ గలిగాడు. ఈ కిరణాలను కాగితం గుండా, చెక్క గుండా, లోహపు పలకల గుండా ప్రయాణం చేయగలవని యీయన కనుగొన్నాడు. ఈ కిరణాలు కూడా ఓ రకమైన కాంతి కిరణాలే అని అయితే వీటి తరంగ దైర్ఘ్యం చాలా తక్కువ కావటం వల్ల మనుషుల కళ్ళకు కనిపించవని రాయింట్జన్ వెల్లడించాడు. మామూలు కాంతి కిరణాలే ఫోటోగ్రాఫిక్ ప్లేట్ల మీద ప్రభావం చూపుతూ ఉండగా, యీ కిరణాలు మాత్రం చూపకుండా ఉంటాయా అనే ఆలోచన రాయింట్ జెన్ కి రావటం – శాస్త్ర ప్రపంలో ఒక సరికొత్త అధ్యాయానికే కారణ భూతమైనది.

ప్రయోగం చేయటం కోసం రాంట్జెన్ ఫోటో గ్రాఫిక్ ప్లేటు మీద తన భార్య చేతిని ఉంచి యీ కిరణాలను ప్రసారం చేసి ఫోటోను డెవలప్ చేసి చూసి ఆశ్చర్య పోయాడు. చేతి ఎముకలు ఉంగరంతో సహా ఆ ఫోటో లో వచ్చింది. చుట్టూ మాంసం ఉన్నట్లు మసక మసకగా ఉంది. అంటే సజీవంగా ఉన్న మనిషి కంకాళాన్ని ఈ కిరణాల ద్వారా ఫోటో తీయవచ్చని స్పష్టంగా తేలింది. దురదృష్ట వశాత్తు రాంట్జెన్, ఆయనతో కలిసి పనిచేసిన మరో ఇద్దరు పరిశోధకులు యీ ఎక్స్ కిరణాల తాకిడికే క్రమ క్రమంగా మరణించాడు. ఈ ఎక్స్-కిరణాల వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతున్నప్పటికీ వాటిని మితిమీరి వాడితే మాత్రం ప్రమాదం తప్పదని,యీ కారణంగానే ఎక్స్-కిరణాలను నిరంతరం గురి కాబట్టే రాంట్జెన్ ఆ కిరణాల ప్రభావంగానే చని పోయాడని రుజువైంది. రేడియో ధార్మికత నుండి రక్షించు కొనుటకు సీసపు కవచాలు వాడే కొద్దిమంది మార్గ నిర్దేశకులో ఆయన ఒకరు. ఆయన చేసిన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కులు కూడా తీసుకోలేదు. నోబెల్ బహుమతిగా వచ్చిన ధనమును వర్జ్ బర్గ్ విశ్వ విధ్యాలయమునకు విరాళంగా యిచ్చాడు. మొదటి ప్రపంచ యుద్ధం వల్ల యేర్పడే ద్రవ్యోల్బణం వల్ల రాంట్జెన్ చాలా పేదరికంలో మగ్గాడు. తన శేష జీవితాన్ని మునిచ్కి సమీపంలో గల విల్ హెల్మ్ లో గల యింటిలో గడిపాడు. ఆయన కోరిక ప్రకారం ఆయన వ్యక్తిగత, శాస్త్రమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఆయన మరణం తర్వాత నాశనం చేయటం జరిగింది. 1901 లో రాంట్జెన్ కు మొదటి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. ఈ బహుమతి ఆయన ఎక్స్ కిరణాలు కనుగొని విశేష సేవలందించినందుకు గాను యివ్వ బడింది. కాని రాంట్ జెన్ ఆ బహుమతికి వచ్చిన ఆర్థిక ప్రతిఫలాన్ని తన విశ్వ విద్యాలయమునకు దానమిచ్చాడు. పియరీ క్యూరీ వలే రాంట్జెన్ తన పరిశోధనకు పేటెంట్ హక్కులను తిరస్కరించాడు. మానవాళికి తన పరిశోధన యొక్క ఫలితాలు ఉపయోగకరంగా ఉండాలని, ఈ కిరణాలకు తన పేరు కూడా పెట్టరాదని కోరుకున్నాడు. రమ్ ఫోర్డ్ మెడల్ (1896), మాటెక్కీ మెడల్ (1896), ఎలియట్ క్రెస్సన్ మెడల్ (1897), భౌతిక శాస్త్రం లో నోబెల్ బహుమతి (1901) పొందాడు.

## గాఢ నిద్ర కోసం ఇలా చేయండి..

ప్రస్తుతం చాలామంది నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు.. అలా ఇబ్బంది పడుతున్న వారు ఈ రెమెడీతో ఆ సమస్యను తగ్గించుకోవచ్చు.. అదేంటో ఇప్పుడు మనం చూద్దాం.. గసగసాలు. ఈ గసగసాలు అందరికీ తెలిసిన పదార్థమే. దీనిని ఎక్కువగా మాంసాహారంలో వాడుతూ ఉంటారు.. అయితే ఇప్పుడు నిద్రలేని సమస్యకి ఇది గొప్ప ఔషధంలా ఉపయోగపడుతుంది. గసగసాలు జనరల్గా మంచి సుగంధ పరిమళాలు లాంటి మన సువాసనతో మనకి జనరల్ గా మనం కనబడతాయి.. అయితే గసగసాల అనంగానే అందరికీ గుర్తొచ్చేది నాన్ వెజ్ ఐటమ్స్ జనరల్ గా చికెన్ మటన్ చాపలు ఇలాంటి పలావు గాని నాదే నైస్ ఐటమ్స్ ఏదైతే ఉంటాయో అవి వండినప్పుడు మాత్రమే మసాలా దినుసులుగా దీన్ని వాడడం అనేది తెలుసు. చాలా మంది మహిళలకు అయితే ఈ గసగసాల యొక్క ప్రాముఖ్య ఆయుర్వేదం పరంగా కూడా ఒక దివ్య ఔషధంగా దీన్ని చెప్పుకోవచ్చు. అయితే ఈ గసగసాలు చాలా రోగాల మీద దీని ప్రభావం గట్టిగా పని చేస్తాఉంటది. అయితే ఈ గసగసాలను రకరకాలుగా వాడతా ఉంటారు. నీళ్ల విరోచనాలు అవుతావుంటే అప్పుడు గసగసాలు పంచదార రెండు కలిపి ఇచ్చేవాళ్ళు ఆ రెండు కలుపుకొని తీసుకోవడం వల్ల కూడా విరోచనాలు తగ్గేవి.. అయితే ఇలాంటి ఏ సమస్య అయినా గానీ గసగసాల వాడటం వల్ల తొందరగా నివారించబడతాయి.కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా ఉండాలంటే గసగసాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా చేసే శక్తి గసగసాలకు ఉంది.

వీటిలో ఉండే ఆక్సిలేట్లు కాల్షియంను గ్రహించి రాళ్లు ఏర్పడకుండా చేస్తాయి. గసగసాలలో పీచు ఎక్కువ. ఇది పేగులు బాగా కదిలేలా చేస్తుంది. తద్వారా అజీర్తి దూరం చేసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. గుండె సమస్య ఉన్నవారు గసగసాలను లేతగా వేపి ఉదయం సాయంత్రం అర స్పూన్ మేర తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. రాత్రిపూట నిద్ర పట్టకపోతే రోజు పడుకునే ముందు వేడి పాలలో గసగసాల పేస్టును కొద్దిగా కలిపి తాగితే చాలు హాయిగా నిద్ర వచ్చేస్తుంది. శరీరంలో అతి వేడి ఉన్నవారు ఈ గసగాసాలను తీసుకుంటే వేడి తగ్గుతుంది. శరీరంలో వేడి ఎక్కువగా ఉండేవారు గసగసాలు వాడొచ్చు%ా% శరీరాన్ని చల్లబరిచే గుణం ఈ గసగసాలలో ఉంటాయి.



## సీతాఫలంతో ప్రయోజనాలు...



కొన్ని పండ్లు ప్రత్యేకంగా కొన్ని సీజన్స్ లోనే అందుబాటులో ఉంటాయి. మామిడిపండ్లు వేసవిలో మాత్రమే దొరుకుతాయి. మిగతా కాలాల్లో ఎక్కడా మచ్చుకైనా మామిడిపండు కనిపించదు.అలాగే.. సీతాఫలాలు వర్షాకాలంలో మాత్రమే లభిస్తాయి. సీజన్ల వారిగా లభించే పండ్లలో చాలా పోషకాలుంటాయి. సీతాఫలానికి ఆ పేరెలా వచ్చిందో గానీ.. పైకి పచ్చగా ఉండే ఈ పండు.. లోపల మాత్రం తెల్లని గుజ్జు.. నల్లటి గింజలతో.. రుచికి తియ్యగా చాలా బాగుంటుంది. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకూ సీతాఫలాన్ని ఇష్టపడని వారుండరు. సీతా ఫలంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అలాగే విటమిన్లు ఎ, బి, కె, ప్రొటీన్లు, కాల్షియం, ఫాస్పరస్, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్ వంటి మినరల్స్ కూడా పుష్కలంగా ఉంటాయి. ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ లో లేదా బ్రేక్ ఫాస్ట్ చేశాక చాలామందికి పండ్లు తినే అలవాటుంటుంది. వాటితో పాటు సీతాఫలాన్ని కూడా తింటే.. శరీరానికి రోజంతా కావలసిన శక్తి లభిస్తుంది. వీటిలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. చర్మం, జుట్టును ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే మెగ్నీషియం, సోడియం, పొటాషియం గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. సీతాఫలాల్లో ఉండే ఇతర పోషకాలు చెడు కొవ్వును కరిగించి.. మంచి కొవ్వును పెంచుతాయి. వీటిలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఐరన్ లోపం ఉన్నవారు సీతా ఫలాన్ని తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. హిమోగ్లోబిన్ ను పెంచుతుంది. అలాగే అనేమియా సమస్య ఉన్నవారు కూడా సీతా ఫలం తినాలి. సీతాఫలంలో ఉండే విటమిన్ బి6 కడుపు ఉబ్బరం, అజీర్తి, అల్సర్లు వంటి సమస్యల్ని తగ్గిస్తుంది. మెగ్నీషియం ఆర్థరైటిస్, రుమాటిజం లక్షణాలను నియంత్రిస్తుంది. క్యాల్షియం ఎముకల ఆరోగ్యాన్ని బలంగా ఉంచుతుంది. 100 గ్రాముల సీతాఫలాల్లో 94 క్యాలరీలు ఉంటాయి. బరువు పెరగాలనుకునే వారు సీతా ఫలాలను ఈ సీజన్ లో రెగ్యులర్ గా తినడం మంచిది.

## హార్మోన్లను ఈ విధంగా గాడిలో పెట్టొచ్చు

మనలో చాలా మంది హార్మోన్ సమస్యలతో బాధ పడుతుంటారు. అయితే హార్మోన్ల సమస్య రావడానికి ప్రధాన కారణం ఒత్తిడి. దీన్ని ధ్యానం, యోగాలతో తగ్గించుకోవచ్చని వైద్య నిపుణులు వెల్లడించారు. అలాగే వారంలో కనీసం ఐదు రోజుల పాటు ఉదయం కొంత సమయాన్ని కేటాయించి వ్యాయామం చేయాలి. దీనికోసం వాకింగ్, జాగింగ్ మీకు ఇష్టమైనది ఎంచుకోవచ్చు. అంతే కాకుండా పండ్లను మీ ఆహారంలో చేర్చుకోవాలి. బయట ఫుడ్స్ ను దూరంగా ఉంది ఇంటి భోజనాన్నే తీసుకోండి. వీటితో పాటు నీళ్లు తాగడం, ఊపిరి పీల్చుకోవడం, మంచి నిద్ర, విశ్రాంతి తీసుకోవడం, వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, కూరగాయలు వంటివి తీసుకోవాలి. చక్కెర ఎక్కువగా ఉన్న ఫుడ్స్ కు దూరంగా ఉండండి. ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్స్ ను అవాయిడ్ చేయాలి. వీటిని పాటించడం వలన శరీరంలోని హార్మోన్లను నియంత్రణలో ఉంచుకోవచ్చని వైద్య నిపుణులు తెలిపారు.

## సంపాదకీయం

### అయోమయంలో కమ్యూనిస్టులు!

ఎట్టకేలకు ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఎదురు చూపులకు తెర పడి చెరో దారి చూసుకున్నాయి. సిపిఎం ముందే తేరుకొని విడిగానే పోటీ చేస్తామని అభ్యర్థుల పేర్లు కూడా ప్రకటించి గౌరవాన్ని కాపాడుకుంది. సిపిఐ గుడ్డిలో మెల్లలా ఒక స్థానం భిక్షనే మహాప్రసాదమనుకొని తృప్తి పడనుంది. నిజానికి అసెంబ్లీ ఎన్నికల వేళ ఇరు కమ్యూనిస్టు పార్టీల తీరు ప్రపంచ కమ్యూనిస్టు చరిత్రకే మచ్చతెచ్చేలా సాగుతోంది. ఇన్ని రోజులు భారాస, కాంగ్రెస్ ల వెనుకాల ఆశగా తిరిగిన ఉద్యమ పార్టీలు జనంలో ఉన్న గౌరవాన్ని పోగొట్టుకున్నాయి. కొంత కాలం కాంగ్రెస్ గడప దగ్గర వేచి చూస్తూ చర్చలు సాగుతున్నాయనే వార్తలు విడుదల చేశాయి.పొమ్మన లేక పొగబెట్టినట్లు వీరితో అర్థవంతమైన చర్చలు జరపకపోవడమే కాంగ్రెస్ ఆడిన అసలు డ్రామా. జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో కాంగ్రెస్‌తో చేతులు కలిపినా ఆ పొత్తు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పొడవక పోవడం విచిత్రం.ఈ విషయంలో కమ్యూనిస్టుల జాతీయ నాయకులు కూడా జోక్యం చేసుకోవడం లేదు.

పొత్తు విషయాన్ని కేంద్ర కమిటీకి వదిలేస్తున్నామని సిపిఐ ప్రకటించింది. చివరకు కాంగ్రెస్ కొత్తగూడెం స్థానాన్ని వారికి కేటాయించినట్లు వార్తలు వస్తున్నాయి. మరో విచిత్రమేమిటంటే ఒక్క సీటుతో కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టుల ఓట్లు పొందేలా ఉన్నారు. కాంగ్రెస్‌పై ఆశలు వదులుకున్న సిపిఎం నేత పార్టీ పంథాను ఇలా ప్రకటించారు. రాష్ట్రంలో బిజెపి ఒక్క స్థానంలోనూ గెలవకుండా చూడడమే తమ ప్రధాన లక్ష్యం, అందుకోసం తాము పోటీ చేయని చోట బలమైన భాజపాయేతర పార్టీకి మద్దతునీయాలని పార్టీ నిర్ణయమని అన్నారు. అంటే తమను నిరాశపరిచిన పార్టీలకు అనివార్యంగా సహకరిస్తున్నట్లే అవుతుంది.రెండు కమ్యూనిస్టు పార్టీలను రాబోయే ఎన్నికల్లో కలుపుకొని పోతామన్న కాంగ్రెస్ పార్టీ, వారు కోరిన స్థానాలు ఈయక ఇరకాటంలో పెట్టింది. సిపిఎం తమకు వైరా, భద్రాచలం, మిర్యాలగూడ, పాలేరులో మూడు స్థానాలు ఈయమని కోరింది. దీనికి కాంగ్రెస్ మొదట వైరా, మిర్యాలగూడ ఇస్తామంది.

ఆ తర్వాత వైరా ఇవ్వకుండా మిర్యాలగూడ, పాతబస్తీలో ఒక స్థానం తీసుకోండని మాట మార్చింది. ఈ లెక్కన చూస్తే పొత్తు పేరిట ఒక్క మిర్యాలగూడలో తమ అభ్యర్థిని నిలబెట్టి రాష్ట్రమంతా తమ కార్యకర్తలను కాంగ్రెస్ వెంట తిప్పడం వృథా అని సిపిఎం గ్రహించినట్లుంది.నిజానికి కాంగ్రెస్‌లో ఎవ్వరికీ కమ్యూనిస్టులకు తమ పార్టీ సీట్లు ఇవ్వాలనే ఉద్దేశం లేదు. కొందరైతే మనకు కమ్యూనిస్టుల అవసరం దేనికి అని తమ అభిప్రాయాన్ని బహిరంగంగానే ప్రకటించారు కూడా. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరికలు పెరగడంతో వారి లో వారికే కుమ్ములాటలు మొదలై పార్టీని వీడి కొందరు బయటికి వెళుతున్నారు. ఈ హడావుడిలో తమ వారికి కాపాడుకొనేందుకు చేసే పనిలో బిజీగా ఉన్న కాంగ్రెస్ ఎర్ర జెండా కొసను వదిలేస్తుందేమో అనిపించింది. ఒక్క స్థానంతో సిపిఐ తృప్తిపడితే మూడు రంగులకు ఎర్రజెండా తోడైనట్లు అనుకోవాలి.

ఎన్నికల్లో ఎవరైనా జనంలో బలమున్న పార్టీ మద్దతే కోరుకుంటారు. అవసరమైతే ఇంటికెళ్లి కండువా కప్పి ఆహ్వానిస్తారు. నియోజక వర్గాల్లో ఫలితాలను ప్రభావితం చేయగల శక్తి లేదా ఓట్ల సంఖ్యను పెంచగల సత్తా ఉన్న వారికి డిమాండ్ ఉంటుంది. ఆ రెంటిలో దేనికి పనికి రాని వారిని ఎవ్వరూ చేరదీయరు. ఈ సూత్రం ప్రకారం కమ్యూనిస్టులు ఓట్ల క్షేత్రంలో తమ బలమెంతో అంచనా వేసుకోవచ్చు. సగౌరవంగా ఒకరి ఆహ్వానాన్ని పొందవలసిన తాహత్తులేని ఈ పార్టీలు పడిగాపులు పడేదుర్దశకు ఎందుకు వచ్చాయో ఆలోచించాలి.ధన, సామాజిక బలాలను నమ్ముకోని కమ్యూనిస్టు పార్టీలకు జన మద్దతే అసలైన బలం. లక్షలాది కార్మికులకు, శ్రామికులకు, అన్ని రంగాల కూలీలకు ప్రాతినిధ్యం వహించి ఎన్నో ఉద్యమాలు నిర్మించిన చరిత్ర కమ్యూనిస్టులది. వారి హక్కులను కాపాడి ఉద్యోగ భద్రతకు, జీతాల పెంపుకి దోహదపడిన ఎర్రజెండాకు ఓట్ల సమయంలో ఆయా జన సమూహాలు మద్దతుగా నిలిచేవి.

కార్మిక, రైతాంగ పోరాటాల ప్రాంతాల్లో జరిగిన ఏ ఎన్నికల్లో అయినా గెలుపు వీరి సొంతమయ్యేది. ఇప్పుడు ఎలాంటి ఉద్యమాలు చేపట్టకుండా కేవలం ఆ జెండాను పట్టుకొని నిలబడితే వెనుక వచ్చేవారు కరువయ్యారు. తెలంగాణ వచ్చాక అన్ని పారిశ్రామిక ప్రాంతాల్లో, ఫ్యాక్టరీలలో యూనియన్లు గులాబీ పార్టీ ఖాతాలోకి వెళ్లిపోయాయి. భారాస పాలన తొలినాళ్లలోనే నగర పారిశుద్ధ ఒప్పంద కార్మికుల సమ్మెలో బాహాటంగా పాల్గొన్న కొందరు నష్టపోయారు. వారిని ఆదుకోవడంలో కార్మిక నేతలు విఫలమయ్యారు. ప్రభుత్వం ఇవ్వాలనుకుంటే తానే ఇస్తుంది తప్ప ఇప్పించే శక్తి ఎవ్వరికీ లేదని ఉద్యోగులకు అర్థమైపోయింది. కాబట్టి రాష్ట్ర ఉపాధ్యాయుల, ఉద్యోగుల, కార్మికుల సంఖ్యాబలమంతా ప్రభుత్వ అనుబంధ సంఘాల వైపే మొగ్గింది. స్థానికత, తెలంగాణ సాధించిన పార్టీగా అన్ని వర్గాలకు ప్రభుత్వంపై నమ్మకమేర్పడి పోరాట పార్టీల ప్రభావం తెలంగాణలో తగ్గింది. దీటుగా ఈ పరిస్థితులను ఎదురొడ్డి తమ పట్టును కాపాడుకొనే పరిస్థితులు లేకపోవడమే కాకుండా తగిన వ్యూహాలతో కమ్యూనిస్టు పార్టీలు సమాయత్తం కాలేకపోయాయి.

చరిత్రాత్మక ఆర్‌టిసి ఉద్యోగుల సమ్మెలోను వీరి పాత్ర నామమాత్రమే. కెసిఆర్‌తో కలిసి ఆర్‌టిసి ఉద్యోగులు పంక్తి భోజనాలు చేయడంతోనే అక్కడ కమ్యూనిస్టులకు దారి మూతపడింది. సింగరేణి బొగ్గు గనుల్లో దశాబ్దాల పాటు అన్ని రకాల కమ్యూనిస్టుల ప్రాభవం ఎదురు లేకుండా సాగింది. అలాంటి చరిత్ర గల ప్రాంతం కూడా నేడు భారాస అనుబంధ కార్మిక సంఘం వశమైంది.ఈ రకంగా కార్మికులపై పట్టుపోయే కొద్దీ వారి సభ్యత్వం తగ్గి పార్టీ ఆదాయానికి గండి పడుతుంది. దాని వల్ల పార్టీ కార్యకర్తల కదలికలు తగ్గి ఆయా ప్రాంతాల్లో మరింత బలహీనపడే పరిస్థితి ఏర్పడింది.ఇది సిపిఐ, సిపిఎం పార్టీలే కాకుండా అన్ని రకాల కమ్యూనిస్టు పార్టీలు ఎదుర్కొంటున్న పరిస్థితే. పార్టీల్లో చేరికలు కూడా బాగా తగ్గిపోయి కేవలం గత కీర్తిని చెప్పుకునే రోజులు వచ్చాయి. యాంత్రికీకరణ వల్ల మానవ వనరుల అవసరాలు రోజురోజుకు తగ్గుతున్న క్రమంలో ఉద్యోగసంఘాల ఉనికి ప్రశ్నార్థకంలో పడింది. ఉద్యోగికి యాజమాన్యాన్ని నిలదీయడం కన్నా ఉపాధిని కాపాడుకోవడమే ప్రధానమైపోయింది.ప్రయోగం చేయటం కోసం రాంట్జెన్ ఫోటో గ్రాఫిక్ ప్లేటు మీద తన భార్య చేతిని ఉంచి యీ కిరణాలను ప్రసారం చేసి ఫోటోను డెవలప్ చేసి చూసి ఆశ్చర్య పోయాడు. చేతి ఎముకలు ఉంగరంతో సహా ఆ ఫోటో లో వచ్చింది. చుట్టూ మాంసం ద్వారా ఫోటో తీయవచ్చని స్పష్టంగా తేలింది.

ందురదృష్ట వశాత్తు రాంట్జెన్, ఆయనతో కలిసి పనిచేసిన మరో ఇద్దరు పరిశోధకులు యీ ఎక్స్ కిరణాల తాకిడికే క్రమ క్రమంగా మరణించాడు. ఈ ఎక్స్-కిరణాల వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతున్నప్పటికీ వాటిని మితిమీరి వాడితే మాత్రం ప్రమాదం తప్పదని,యీ కారణంగానే ఎక్స్-కిరణాలను నిరంతరం గురి కాబట్టే రాంట్జెన్ ఆ సమీపంలో గల విల్ హెల్మ్ లో గల యింటిలో గడిపాడు. ఆయన కోరిక ప్రకారం ఆయన వ్యక్తిగత, శాస్త్రమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఆయన మరణం తర్వాత నాశనం చేయటం జరిగింది. 1901 లో రాంట్జెన్ కు మొదటి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. ఈ బహుమతి ఆయన ఎక్స్ కిరణాలు కనుగొని విశేష సేవలందించినందుకు గాను యివ్వ బడింది. కాని రాంట్ జెన్ ఆ బహుమతికి వచ్చిన ఆర్థిక ప్రతిఫలాన్ని తన విశ్వ విద్యాలయమునకు దానమిచ్చాడు. వ్యక్తులు సరైన చికిత్స లేకుండా శాశ్వతంగా అంధులుగా మారుతున్నారు. డయాబెటిక్ మాక్యులార్ ఎడెమా పూర్తిగా నయమవుతుంది. కానీ దాని కారణంగా వారి జీవితం చీకటిలో గడిచిపోతుంది. బ్లూ స్క్రీన్‌పై ఎక్కువ సమయం గడపడం వల్ల భారతదేశంలో పియరీ క్యూరీ వలే రాంట్జెన్ తన పరిశోధనకు పేటెంట్ హక్కులను తిరస్కరించాడు. మానవాళికి తన పరిశోధన యొక్క ఫలితాలు ఉపయోగకరంగా ఉండాలని, ఈ కిరణాలకు తన పేరు కూడా పెట్టరాదని కోరుకున్నాడు. రమ్ ఫోర్డ్ మెడల్ (1896), మాటెక్కీ మెడల్ (1896), ఎలియట్ క్రెస్సన్ మెడల్ (1897), భౌతిక శాస్త్రం లో కుటుంబ పోషణకు ప్రాధాన్యత పెరిగి ఉద్యమాల్లో పాల్గొనడం తగ్గిపోయింది. సిపిఐ ప్రాబల్యమున్న మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నిక లో భారాస కమ్యూనిస్టుల సహకారం కోరడంతో పార్టీల పొత్తు ముచ్చట తెరపైకి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో స్థానాలపై ఆశతో రాష్ట్రంలో వివిధ వర్గాలు చేపట్టిన ఆందోళనలకు కూడా వ్యూహాత్మకంగా ఈ పార్టీలు మద్దతు ప్రకటించలేదు. అరసం సభల్లోనూ బిజెపి విధానాలను ఎండగట్టారు కానీ రాష్ట్ర పాలన విషయంలో నోరు విప్పలేదు. అంతేకాకుండా ఆ సభల్లో ప్రభుత్వంలో భాగస్వాములైన వ్యక్తులను వేదికపైకి రప్పించారు. ఇలా ఏదో బూర్జువా పార్టీ ఒకటో రెండో స్థానాలిస్తే బాగుండు అని దేబరించే పరిస్థితి ఈ పార్టీలకు రావడం బాధాకరం. కమ్యూనిస్టులకు అసెంబ్లీలో కాలు పెట్టాలని అంతగా తహతహ ఉంటే తమ కాళ్లపై తాము నిలబడేలా పార్టీని పటిష్టం చేయాలి. ఎన్నికలతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ ప్రజలతో ఏకమై కదలాలి. వ్యక్తిగతంగా, సామాజికంగా కమ్యూనిస్టు సిద్ధాంతాలను, భావజాలాన్ని అనుసరిస్తూ శ్రామిక రంగానికి భరోసా కలిగించాలి.ఎన్నికల దృష్టితో కాకుండా సైద్ధాంతిక పునాదిపై ఒక దీర్ఘకాలిక కార్యాచరణకు రచించాలి. అసెంబ్లీ సీట్ల కన్నా భావజాల వ్యాప్తి కమ్యూనిజాన్ని బతికిస్తుంది.

## మల్కాజ్ గిరి అభివృద్ధి తన లక్ష్యం.
## వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన.
## - మర్రి రాజశేఖర్ రెడ్డి - మల్కాజ్ గిరి శాసనసభ్యులు.



ఇంద్రప్రభ, మల్కాజ్ గిరి, ఏప్రిల్ 10 : మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మౌలాలి డివిజన్‌లో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో పాటు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మౌలాలి డివిజన్‌లోని ప్రగతి నగర్‌లో రూ.29 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు, అలాగే లక్ష్మీ నగర్‌లో రూ.9 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు పనులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం పలువురు మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులతో పాటు, బిఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేపీసీ వెంకన్న, ఏకే మురుగేష్, చిన్న యాదవ్, శ్రీధర్ గౌడ్, అమీనుద్దీన్, ఉస్మాన్, ఆదినారాయణ, వంశీ ముదిరాజ్, మారుతి ప్రసాద్, మారేడ్డి రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోషణ అభియాన్‌తో ఆరోగ్య మెరుగుదలే లక్ష్యం
## : ముధోల్ ఎమ్మెల్యే పి. రామారావు.



ఆదిలాబాద్ –ఇంద్ర ప్రభ ప్రతినిధి :ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లానిర్మల్ పరిధిలోని భైంసా పట్టణంలోని గర్భిణీలు,బాలింతలు,చిన్నారుల ఆరోగ్యాన్ని మెరుగు పరచడమే పోషణ అభియాన్ లక్ష్యమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు.శుక్రవారం రోజు భైంసా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమంలోభాగంగా అంగన్‌వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బందికి అందించిన మొబైల్ ఫోన్ల ద్వారా పోషణ,ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను తక్షణమే నమోదు చేసి ప్రభుత్వానికి చేరవేయడం సులభతరం అవుతుందని తెలిపారు.దీని ద్వారా సేవల అమలు మరింత సమర్ధవంతంగాజరుగు తుందన్నారు.కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనం సీజ్ చేసే అధికారం పోలీ స్లకు లేదు.



ఆదిలాబాద్ –ఇంద్ర ప్రభ ప్రతినిధి : డ్రంక్ డ్రైవ్ కేసులపై తెలంగాణ హైకోర్టు కీలక సూచనలుచేసింది.వాహనం సీజ్ చేసే అధికారం పోలీసులకులేదనితెలిపింది–న్యాయస్థానం.బంధువులు లేదా స్నేహితులకు వాహనంఅప్పగించాలి.అందుబాటులో ఎవరూ లేనిపక్షంలో ఫోన్ చేసి పిలిపించాలని తెలంగాణ హైకోర్టు స్పష్టతను ఇచ్చింది.

## భోసర గ్రామంలో శివనామ సప్తాహ ముగింపు
### మహా ప్రసాద కార్యక్రమం భక్తి వాతావరణంలో ఘనంగా నిర్వహణ




ఇంద్ర ప్రభ,ఏప్రిల్ 10,బజార్ హత్నూర్ మండలం భోసర గ్రామంలో శుక్రవారం రోజు నిర్వహించిన పవిత్ర శివనామ సప్తాహ ముగింపు మహా ప్రసాద కార్యక్రమానికి తాసిల్దార్ శ్యాంసుందర్ మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్ నూర్‌సింగ్. కార్యక్రమానికిహాజరై ప్రత్యేక శోభను చేకూర్చారు.అఖండ శివనామ సప్తాహం కారణంగా గ్రామమంతా భక్తి వాతావరణం నెలకొని, అన్ని వైపులా శ్రద్ధ, శాంతి మరియు ఉత్సాహభరితమైన వాతావరణం అలుముకుంది.ఈ సందర్భంగా వారిని మహారాజ్ చేతుల మీదుగా శాలువా, టెంఖాయ మరియు పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మహారాజ్ భక్తులకు అమూల్యమైన ఆధ్యాత్మిక సందేశాన్ని అందిస్తూ చేతిలో లభించే ప్రసాదం ఎప్పుడో ఒకప్పుడు అయిపోతుంది, కానీ మనసులో పొందే నామప్రసాదం ఎప్పటికీ తీరదు. చేతిలోని ప్రసాదం శరీరాన్ని తృప్తిపరుస్తుంది; పెదవులపై నామస్మరణ, హృదయంలో శివధ్యానం ఆత్మకు శాంతి, ఆనందం మరియు తృప్తిని ఇస్తాయి. కాబట్టి ఇంటికి వెళ్తూ చేతిలో ప్రసాదం తీసుకెళ్లండి, కానీ పెదవులపై ఎల్లప్పుడూ 'ఓం నమః శివాయ' జపం ఉంచండి. ఇదే మహాదేవునికి నిజమైన సేవ." ప్రతిరోజూ శివకథ, భజన–కీర్తనలు మరియు ప్రవచనాల ద్వారా భగవాన్ మహాదేవుని మహిమ, భక్తి, సంస్కారం మరియు సామాజిక చైతన్య సందేశం అందించబడుతుంది. మహిళా మండలి, యువక మండలి మరియు గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి అందరు భక్తి శ్రద్ధలతో శివ నామాన్ని స్మరించుకుంటూ ప్రసాదం స్వీకరించారు.. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ సొంటకే గజానంద్ సంజీవ్, భోసారా గ్రామస్తులు ప్రతీ ఒక్కరూ పాల్గొన్నారు,

## ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య సేవలను
## రోగులు సద్వినియోగం చేసుకోవాలి
## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , ఏప్రిల్– 10, ఇంద్రప్రభ : ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఉచిత ఆయుష్ వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయుర్వేద, హోమియో, యునాని మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, జిల్లా ఆయుష్ ఆస్పత్రిలో రోజు100నుండి 120 మంది బయటి రోగులు వైద్య సేవలు వినియోగించుకుంటున్నారని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన మందులు , వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని జిల్లా ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు.అంతకంటే ముందు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రకరకాల యునాని, ఆయుర్వేదిక్, హోమియోపతి మెగా వైద్య శిబిర మందుల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య వైద్యశాఖ అధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్. శ్రీధర్, ఆయుష్ వైద్యులు ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లోపారదర్శక తకే 'ఎన్ ఎం ఎం ఎస్ ' శిక్షణ:



ఆదిలాబాద్ –ఇంద్రప్రభ ప్రతినిధి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో మరింత జవాబుదారీతనం, పారదర్శకత పెంచడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిననేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం(ఎన్ఎంఎంఎస్ )యాప్ వినియోగంపై అటెండెంట్లు(మేట్లు) టెక్నిల్ అసిస్టెంట్ లు ఢఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమంశుక్రవారంనిర్వహించారు.డిజిటల్ హాజరుపైఅవగాహనను ఇచ్చోడ మండలంలోని రైతువేదిక భవనంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ఒరియంటేషన్ ప్రోగ్రాంలో అధికారులు మాట్లాడుతూ, ఇకపై ఉపాధి పనుల వద్ద మాన్యువల్ హాజరుకు స్వస్తి పలికి, కేవలం ఎన్.ఎంఎంఎస్ యాప్ ద్వారా మాత్రమే హాజరునమోదు చేయాలని స్పష్టం చేశారు. పని ప్రదేశంలో కూలీలు పని చేస్తున్నప్పుడు ఉదయం ఒకసారి, మధ్యాహ్నం ఒకసారి గ్రూపు ఫోటోలను యాప్‌లో అప్‌లోడ్ చేయడంపై డెమో ఇచ్చారు.పనులు జరుగుతున్న ప్రదేశం ఖచ్చితమైన లొకేషన్ నమోదు చేయడం తప్పనిసరనివివరించారు. సాంకేతిక సమస్యల పరిష్కారంలో భాగంగా సర్వర్ డౌన్ ఉన్నప్పుడు లేదా నెట్‌వర్క్ లేని ప్రాంతాల్లో డేటాను ఎలా సేవ్ చేయాలి అనే అంశాలపై అటెండెంట్లకు అవగాహనకల్పించారు.ఎలాంటి అవకతవకలు జరగకుండా, నిజమైన కూలీలకు మాత్రమే వేతనాలు అందేలా చూడటంలోపాత్రను వి వ రి ం చా ర ు. ఈ స ం ద ర్భ ం గా అదనపుడిఆర్డిమాట్లాడుతూ''ఎన్.ఎం.ఎంఎస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేయక పోతే ఆ రోజు కూలీలకు వేతనాలు చెల్లించడంసాధ్యం కాదు కాబట్టి ప్రతి అటెండెంట్ స్మార్ట్ ఫోన్ వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ఫొటోలు తీసేటప్పుడు అందరూ స్పష్టంగా కనిపించేలా జాగ్రత్త పడాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు,మండల పరిధిలోని ఉపాధి హామీ అటెండెంట్లు పాల్గొన్నారు.శిక్షణ అనంతరం అటెండెంట్లు తమ సందేహాలను అధికారుల ద్వారా నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ లు,డిటిసిడిఆర్పి, సిఎఫ్ఎల్ఆర్పి,ఏపిఓ,ఇసి తదితరులుపాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన
### ప్రభుత్వ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



ఇంద్రప్రభ, కథలాపూర్, ఏప్రిల్ , 10 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో ఎస్ఆర్ఆర్ గార్డెన్ లో గడ్డం పాల్ రెడ్డి జాన్విలా వివాహ వేడుకకు స్థానిక శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, వారితో పాటు కథలాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు న్యావనంది శేఖర్ జగిత్యాల జిల్లా మున్నూరు కాపు అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేగరపు శ్రీహరి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ధనంజయ రెడ్డి అలాగే సర్పంచులు ముధం రవి కుంటాల నరేష్ మరియు కాంగ్రెస్ నాయకులు లోక నర్సారెడ్డి లతోపాటు పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు ఇట్టి వివాహ వేడుకలు పాల్గొన్నారు.ల

## ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి హుండీ లెక్కింపు



ఇల్లందకుంట ఏప్రిల్ 10 ఇంద్రప్రభ: శ్రీ సీ తా రా మ చ ం ద్ర స్వా మి దేవస్థానం ఇల్లందకుంట బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు కార్యక్రమం ఈరోజు జరిగింది. హుండీ ఆదాయ లెక్కింపు మార్చి 17 నుంచి ఏప్రిల్ 10 తేదీ వరకు 24 రోజుల హుండీ ఆదాయం 20,39,551 రూపాయలు వచ్చినవి. మిశ్రమ బంగారం 6 గ్రాములు మరియు మిశ్రమ వెండి 225 గ్రాములు వచ్చినవి. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం కరీంనగర్ డివిజన్ పరిశీలకులు పి.సత్యనారాయణ పర్యవేక్షణలో జరిగినది. ఈ కార్యక్రమంలో అర్చకులు శేషం వంశీధరాచార్యులు, మడికొండ నవీన్ కుమార్ శర్మ , ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల సుధాకర్, సిబ్బంది మోహన్, మల్లారెడ్డి, సురేందర్ రావు, రమేష్, రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు హామీల అమలులో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం
## - తెలంగాణ రైతు సంఘం



హుజురాబాద్ ఏప్రిల్ 09 ఇంద్రప్రభ: రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం. గురువారం రోజున హుజరాబాద్ పట్టణం లోని సిఐటియు కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందుకు 6 గ్యారంటీలు, 420 హామీల పేరుతో ప్రజల్లోకి వచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక రైతులకు ఎకరానికి రైతు భరోసా 15 వేల రూపాయలు. ప్రతి పసలుకు ?7500 రూపాయలు ఇస్తామని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు మరిచిపోయి ఎకరానికి 6000 రూపాయలు మాత్రమే రైతు భరోసా ఇస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు దాటుతున్న ఇప్పటివరకు ఐదు పసలకు ఇవ్వవలసింది రెండు పసలకే రైతు భరోసా ఇచ్చారని, మూడో పసలకు ఎంత భూమి ఉన్నా 6000 రూపాయలు ఇచ్చారు. తక్షణమే 7500 చొప్పున రైతు భరోసా నిధులు మొత్తం రైతుల అకౌంట్లో జమ చేయాలని అన్నారు. కౌలు రైతుల రైతు భరోసా మరియు భూమిలేని నిరుపేదలకు 6000 రూపాయలు ఇస్తామని చెప్పి ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం సిగ్గుచేటు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున రైతన్న సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి రమేష్ యాదవ్, కోడిమల వెంకటేష్, ఇమ్మడి దేవేందర్, మిడిదొడ్డి జనార్ధన్, కనకం అంజయ్య, పొడిసేటి ప్రభు శంకర్, నరేష్, పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ఈ నాన్ వెజ్ తింటున్నారా..

మండే వేడి నుంచి ఇప్పుడే తేమతో కూడిన వర్షపు చినుకులు అందరికీ ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి. కానీ వర్షం రాకతో..అనేక వ్యాధులు, ఇన్ఫెక్షన్ల ఉత్పన్నమవడం సాధారణం. ఈ పరిస్థితిలో.. వీటి నుంచి విముక్తి పొందడం, నివారణ చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. అంతేకాకుండా రోజువారీ ఆహారం తీసుకునే క్రమంలో శ్రద్ధకూడా వహించాలని నిపుణులు తెలుపుతున్నారు. అంతేకాకుండా వానా కాలంలో పలు రకాల జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు.వర్షాకాలంలో నాన్ వెజ్ తినడం ఎందుకు తినకూడదు: ధార్మిక దృక్కోణంతో చూస్తే.. శ్రావణ మాసంలో శివుడిని ఆరాధించడంతో చాలా మంది మాంసాహారం తీసుకోలేరు. కానీ శాస్త్రీయ దృక్కోణం ప్రకారంతో కూడా చాలా మంది తెలిసిన వారు మాంసాహారానికి దూరంగా ఉంటారు. దీనికి ప్రధాన కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..1. ఫంగస్ డేంజర్: వర్షాకాలంలో అధిక వర్షాల కారణంగా.. గాలిలో తేమ పెరుగుతుంది. ఆ తర్వాత ఫంగల్ ఇన్ఫెక్షన్, బూజు ఫంగస్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని నిపుణులు తెలుపుతున్నారు. తేమ కారణంగా ఆహార పదార్థాలు సాధారణం కంటే వేగంగా కుళ్ళిపోతాయి. ఎందుకంటే వర్షంలో ప్రత్యక్ష సూర్యకాంతి ఉండదు.2. జీర్ణక్రియలో సమస్యలు:వర్షాకాలంలోని వాతావరణంలో తేమ పెరుగుతుంది. ఇది శరీరంలో జీర్ణ క్రియ ప్రభావాన్ని తగ్గిస్తుంది. నాన్ వెజ్ ఫుడ్స్ జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి జీర్ణశక్తి బలహీనంగా ఉంటే మాంసాహారం తినకపోవడం మంచిది.3. పశువులు కూడా అనారోగ్యానికి గురవుతాయి:వానాకాలంలో కీటకాల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. దీని కారణంగా చికున్‌గున్యా, డెంగ్యూ దోమలు విచ్చల విడిగా పెరగుతాయి. దీని కారణంగా జంతువులు కూడా అనారోగ్యానికి గురవుతాయి. కాబట్టి ఈ సమయంలో మాంసం వినియోగించ పోవడం మంచిది.

## సిరిసిపెల్లి డ్రంప్ యాడ్ ను తక్షణమే రద్దు చేయాలి
## మజీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు
## మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ డిమాండ్



హుజురాబాద్ ఏప్రిల్ 10 ఇంద్రప్రభ: సిర్సపల్లి గ్రామంలో నిర్మించా తలపెట్టిన డ్రంప్ యార్డు తక్షణమే రద్దు చేయాలని హుజురాబాద్ పట్టణంలో మక్కా మసీద్ ఆవరణంలో నిర్వహించిన ముస్లింల సమావేశంలో హుజరాబాద్ డివిజన్ మస్జిద్ ఈద్గా కబ్రిస్తాను మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ డిమాండ్ చేశారు డ్రంప్ యాడ్ ఏర్పాటు వల్ల వాయు కాలుష్యం జల కాలుష్యం పంటలు వేయడానికి వీలు లేకుండా భూమి కాలుష్యం విషపూరిత వాయువుల వల్ల ప్రమాదకరం వైరస్ల వ్యాపి వంటి సమస్యలు ఏర్పడి హుజురాబాద్ మండల పరిధిలో గల ప్రజల జీవనం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ చేశారు డ్రంప్ యార్డ్ వల్ల ప్రజలు త్రీవమైన వ్యాధులకు గురి అవుతారని కరోనా కంటే ప్రమాదకరమైన వైరస్ లు వ్యాపి చెందే అవకాశం ఉందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలిపారు పచ్చని హుజురాబాద్ ను నాశనం చేయొద్దని హుజురాబాద్ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం వెంటనే డంప్ యార్డును రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు కరీంనగర్ ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఐటి ఇంట్రెస్ట్ మంత్రి డి శ్రీధర్ బాబు డి శ్రీధర్ బాబు బిసి మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వం హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి ప్రణవ్ బాబు హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ రెంటాల సుహాసిని లకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు ముస్లిం నాయకులు మక్కా మసీద్ అధ్యక్షులు సయ్యద్ అజీమ్ మహమ్మద్ బాసుమియా సయ్యద్ అబ్దుల్లా సయ్యద్ హుదూస్ సయ్యద్ లతీఫ్ సయ్యద్ కుదుస్ సయ్యద్ సాజిత్ సయ్యద్ సలీం మహమ్మద్ ఇర్ఫాన్ ఖాజ మొయినో దిన్ మక్కా మసీద్ ఇమామ్ మహమ్మద్ సోహెల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిప్పి పన్ను సమస్యని తగ్గించే టిప్?

ఇక పిప్పి పన్ను వల్ల కలిగే నొప్పి అసలు అంతా ఇంతా కాదు. మనం తిన్న ఆహార పదార్థాలు పిప్పి పన్నులో ఇరుక్కుపోయి చాలా నొప్పిని ఇంకా అలాగే బాగా ఇబ్బందిని కలిగిస్తూ ఉంటాయి.ఈ పిప్పి పన్ను సమస్య వల్ల ఆ భాగంలో వాపు కూడా వస్తుంది. దంతాలకు కంటి నరాలకు సంబంధం ఉండడం వల్ల ఈ పిప్పి పన్ను కారణంగా కంటి నుండి నీరు కూడా కారుతుంది.పిప్పి పన్ను సమస్యను చాలా ఇంకా అలాగే పిల్లలు ఆహారంలో తృణధాన్యాలను చేర్చడం చాలా ముఖ్యం. తృణధాన్యాలలో విటమిన్–బి, మెగ్నీషియం చాలా ఎక్కువగా ఉంటాయి. ఎముకలు, చర్మం ఇంకా అలాగే కండరాలకు ఈ రెండూ కూడా చాలా అవసరం.ఇంకా అదేవిధంగా పిల్లల ఆహారంలో తృణధాన్యాలు చేర్చడం వల్ల పిల్లల ఎత్తు పెరగడమే కాకుండా కండరాలు కూడా చాలా బాగా బలపడతాయి.ఈజీగా తగ్గించే ఆయుర్వేద టిప్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. పిప్పి పన్ను సమస్యను తగ్గించడంలో సీతాఫలం ఆకు చాలా బాగా ఉపయోగపడుతుంది.ఎందుకంటే ఈ సీతాఫలం ఆకులో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఈ ఆకులు మనకు చాలానే లభిస్తూ ఉంటాయి. మన పిప్పి పన్ను సమస్యను తగ్గించడంలో సీతాఫలం చెట్టు ఆకు చాలా చక్కగా పని చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఇక ఈ టిప్ తయారు చేసుకోవడానికి ముందుగా మీరు రెండు లేదా మూడు సీతాఫలం ఆకులను తీసుకొని వాటిని బాగా శుభ్రంగా కడగాలి. ఆ తరువాత వాటికి నాలుగు లేదా ఐదు మిరియాలను కలిపి ఒక లేహ్యంగా నూరుకోవాలి. ఈ మిశ్రమాన్ని పిప్పి పన్ను సైజులో ఉండగా చేసుకోవాలి. ఈ ఉండను పిప్పి పన్ను వల్ల కలిగిన రంధ్రంలో ఉంచి అలాగే నొక్కి పెట్టాలి. ఇలా చేయడం వల్ల పిప్పి పన్ను సమస్య నుండి చాలా ఈజీగా ఉపశమనం కలుగుతుంది. పెయిన్ కిల్లర్ లను ఇంకా అలాగే యాంటీ బయాటిక్స్ ను వాడడం వల్ల ఉపశమనం కలిగినప్పటికి భవిష్యత్తులో మనం ఎన్నో తీవ్ర దుష్ప్రభావాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే ఈ విధంగా సీతాఫలం ఆకును ఇంకా మిరియాలను ఉపయోగించి న్యాచురల్ వేలో పిప్పి పన్ను సమస్యను చాలా ఈజీగా శాశ్వతంగా దూరం చేసుకోవచ్చు.కాబట్టి ఖచ్చితంగా ఈ ఆయుర్వేద టిప్ ని పాటించండి. పిప్పి పన్ను సమస్యని వెంటనే దూరం చేసుకోండి.

## సీజన్ ప్రకారం ఆహారం తీసుకుంటే మంచిది

భారతదేశంలో ఏడాది పొడవునా వాతావరణం ఏకరీతిగా ఉండదు. ఇది కాలానుగుణంగా మారుతుంది. అదేవిధంగా భారతదేశంలో వేసవి, రుతుపవనాలు, శీతాకాలం, శరదృతువు లేదా వసంతకాలం అనే నాలుగు రుతువులు ఉన్నాయి. రుతువులు మారుతున్న కొద్దీ మన శరీరంలోని జీవక్రియలు దానికి అనుగుణంగా మారుతూ ఉంటాయి. అదే కారణంతో, వాతావరణం మారినప్పుడు, మన ఆరోగ్యం కూడా మారుతుంది. ఎందుకంటే, వాతావరణంలో వచ్చే మార్పుకు మన శరీరం తక్షణమే అలవాటుపడటం అసాధ్యం. కాబట్టి ఈ సమయాల్లో మన ఆహారం ఎలా ఉండాలో తెలుసుకోవడం ముఖ్యం. కాబట్టి సీజన్‌ను బట్టి మన ఆహారం ఎలా ఉండాలో ఇక్కడ చెప్పాము.వేసవి సమయం: సాధారణంగా ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మరియు మే నాలుగు నెలలు వాతావరణంలో గాలి వెచ్చగా ఉంటుంది. అందుకే ఈ కాలాన్ని వేసవి కాలం అంటారు. ఈ నెలల్లో, సౌర అంటే సూర్యకిరణాలు భారతదేశంలో సమాంతరంగా ఉంటాయి. కాబట్టి మన దేశం ఈ వేడి వాతావరణాన్ని అనుభవిస్తుంది.అలాగే ఈ వేసవిలో పాటించాల్సిన ఆహారం గురించి చెప్పాలంటే, ఈ సమయంలో మనం ఎక్కువగా నీరు త్రాగాలి. నీరు మన శరీరం నుండి విషాన్ని తొలగిస్తుంది.అలాగే ఈ సీజన్‌లో చెరుకు రసం, నిమ్మరసం తాగాలి. రోజు ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు మజ్జిగ తాగడం మంచిది. మామిడి, జాక్‌ఫ్రూట్, పుచ్చకాయ వంటి కొన్ని పండ్లు వేసవిలో లభించే సీజనల్ పండ్లు. వేసవి రోజులలో ఇవన్నీ తినడం వల్ల మీ ఆరోగ్యం బాగా ఉంటుంది.వర్షాకాలం: మనకు నాలుగు నెలల వర్షాలు ఉన్నాయి: జూన్, జూలై, ఆగస్టు మరియు సెప్టెంబర్. కాబట్టి ఈ కాలాన్ని వర్షాకాలం అంటారు. ఈ నెలల్లో దక్షిణ అర్ధగోళం నుండి భారతదేశం వైపు గాలులు వీస్తాయి.

# బడుగుల ఆశాజ్యోతి పూలే భవిష్యత్ తరాలకు ఆదర్శం పూలే

చెన్నూర్ ఇంద్రప్రభ ఏప్రిల్ 10 : స్వతంత్ర భారతాన గాంధీజీ "మహాత్మా" అయితే స్వతంత్ర భారతానికి వందేళ్ల ముందే బడుగు, బలహీన వర్గాలచే "మహాత్ముడిగా" జననీరాజనాలు అందుకున్న సామాజిక కార్యకర్త, మేధావి, కులవ్యతిరేక సంస్కర్త జ్యోతీరావు పూలే. 1827 ఏప్రిల్ 11 న మహారాష్ట్రలోని పూణేలో జన్మించిన మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలే అన్ని రకాలుగా బడుగు బలహీనవర్గాల ప్రజల హక్కులకోసం వారి అభివృద్ధికి అహర్నిశలు పోరాడిన మహనీయుడు. ఏడాదివయస్సులోపే తల్లిని కోల్పోయిన పూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించి, తరువాత చదువుమానేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవాడు. పుస్తకపఠనం పట్ల చాలా ఆసక్తిని కలిగి ఉన్న పూలే ను చూసి ఒక ఉపాధ్యాయుడు జ్యోతీరావు పూలే తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారు. చిన్నప్పుడే మానవహక్కులు, ప్రాథమిక సూత్రాలపై జ్ఞానం సంపాదించాడు పూలే. జ్యోతీరావు పూలేకు చిన్నప్పటినుంచే ఛత్రపతి శివాజీ అంటే అభిమానం ఎక్కువ. శివాజీ జీవిత చరిత్ర ప్రభావితం చేయడం వలన పూలేకు దేశభక్తి, నాయకత్వలక్షణాలు అలవాటయ్యాయి. సమాజంలో సగభాగం అయిన స్త్రీలు నిరక్ష్యరాస్యులు అయితే సమాజం ఎలా అభివృద్ధి చెందుతుంది అని స్త్రీలు విద్యావంతులు కావాలి అని అప్పటి రోజులలోనే మొదటగా తన భార్యను సావిత్రిభాయి పూలెను మొదటగా పాఠశాలకు పంపించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఆనాటి సమాజంలో జరిగే బాల్యవివాహాల వల్ల చిన్నతనంలోనే వితంతువులైన మహిళలకి పునర్వివాహాలపైన ప్రజలల్లో చైతన్యం తీసుకొచ్చారు పూలే. సమాజం అంధకార చీకట్లో మునిగి ఉండటానికి అవిద్య కారణమని గ్రహించిన పూలే అందుకోసం తాను మరియు తన భార్య సావిత్రీబాయి పూలే సమాజంలో వెనకబడిన వర్గాల అవివృద్ధికోసం వారికి విద్యా సౌకర్యాలు కల్పించుటకు కృషిచేశారు స్త్రీలకోసం ప్రత్యేక పాఠశాలలు స్థాపించి ఆదర్శదంపతులుగా చరిత్రలో నిలిచిపోయారు పూలే దంపతులు. 1848లో జ్యోతీరావు పూలే ఒక బ్రాహ్మణ స్నేహితుడి వివాహానికి హాజరైనప్పుడు అతని జీవితంలో మలుపు తిరిగింది. పూలే సాంప్రదాయిక వివాహ ఊరేగింపులో పాల్గొన్నాడు, కానీ తరువాత అతని స్నేహితుడి తల్లిదండ్రులు అలా చేసినందుకు మందలించారు మరియు అవమానించారు. అతను శూద్ర కులానికి చెందినవాడు కాబట్టి ఆ వేడుకకు దూరంగా ఉండాలనే స్పృహ కలిగి ఉండాలని వారు చెప్పారు. ఈ సంఘటన అతన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది మరియు కుల వ్యవస్థలో అంతర్లీనంగా ఉన్న అన్యాయంపై అతని అవగాహనను రూపొందించింది. హరిజనులను ఉద్ధరించుటకు ఈయన ఎంచుకున్న మార్గం విద్య. 1854 సం,,లో దళితులకు ఒక ప్రత్యేక పాఠశాల నెలకొల్పాడు.పూనాలో ఒక ప్రత్యేక బాలికల పాఠశాలను ప్రారంభించి, స్త్రీవిద్య అవశ్యకతను చాటిచెప్పాడు. పూలే సర్వ్జ్ఞక్, సత్యధర్మ పుస్తక్, గులాంగిరి వంటి పుస్తక



రచనల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేశాడు పూలే. తన జీవితంలో తాను అనుభవించిన వివక్షత మరెవరూ అనుభవించకూడదన్నది జ్యోతీరావు పూలే ఆకాంక్ష. "సత్యశోధన మండలినీ స్థాపించి ప్రజలలో ప్రశ్నించి, పరిష్కారాలు కనుక్కునే తత్వం పెరిగేలా కృషి చేశారు పూలే. నాలుగు దశాబ్దాలపాటు తాను, తనభార్య జరిపిన సామాజిక ఉద్యమం దేశమంతటా విస్తరించి ఆయనను పీడిత జనబాంధవుడిని చేసింది. సమసమాజ స్థాపనకు శ్రమించిన జ్యోతిబా పూలే 28 నవంబర్ 1890 సంవత్సరంలో స్వర్గస్తులైనారు. మేధావుల అభిప్రాయం ప్రకారం పూలే యొక్క ప్రభావం అంబేద్కర్ పై కూడా ఉంది. ఈ విధంగా విద్యాభివృద్ధే, దేశాభివృద్ధి అని నమ్మి ఆచరించి చూపిన మహనీయుడు జ్యోతిరావు పూలే.

## 'అన్నా.. నన్ను దేవుడే పంపిండు మీతో కలిసి పని చేయమని..'

### కేసీఆర్ గారిని కలిసిన సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి భావోద్వేగం.



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 10 ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు.బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావు గారితో ఎర్రవెల్లి నివాసంలో, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం నాడు మర్యాదపూర్వక భేటీ అయ్యారు. నివాసానికి చేరుకున్న జీవన్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే డా. కె. సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.జీవన్ రెడ్డి గారితో పాటు వచ్చిన వారిలో వారి కుమారులు, జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు తదితరులు ఉన్నారు."అన్నా... నన్ను మీతో కలిసి పనిచేయమని దేవుడే పంపిండు.."కేసీఆర్ తో భేటీ సందర్భంగా జీవన్ రెడ్డి భావోద్వేగం నిరంతరం తన నియోజకవర్గం, జిల్లా ప్రజలు, రైతుల గురించి ఆలోచన చేసే రైతు నాయకుడు, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, తెలంగాణ సాధకుడు, రైతు బాంధవుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి కలయిక సందర్భంగా భావోద్వేగ వాతావరణం నెలకొంది. కేసీఆర్ గారిని కలిసిన సందర్భంగా జీవన్ రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు."తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీ దగ్గరికి పంపించిండు అన్నా.. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్లకైనా మీతో కలిసి పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది అన్నా.." అంటూ తన మనసు మాటను భావోద్వేగంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి వ్యక్తం చేశారు.కాగా.. జీవన్ రెడ్డి గారిని అనునయిస్తూ, వారిని ఆప్యాయంగా దగ్గరికి తీసుకున్న కేసీఆర్ గారు, వారిని హృదయపూర్వకంగా ఆలింగనం చేసుకొని, దుశ్శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. కాసేపు ఇష్టాగోష్టి తర్వాత జీవన్ రెడ్డి బృందాన్ని లంచ్ ఆతిథ్యానికి కేసీఆర్ ఆహ్వానించారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు.

### కోరుట్ల మున్సిపాల్ కమిషనర్ రవీంధర్.



(ఇంద్రప్రభ),కోరుట్ల,ఏప్రిల్,(10) కోరుట్ల మున్సిపాల్ కమీషనర్ రవీంధర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్ లు హోటల్స్,టిఫిన్ సెంటర్లు లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిలువ ఉంచిన ఆహార పదార్థాలను స్వాధీన పరుచుకొని (12000)/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించారు.అలాగే ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చెయ్యని దుకాణా దారులకు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని చెప్పారు.దీనిని ఉదేశించి మున్సిపాల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి.లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలి అని ఆయన తెలిపారు.వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి,పొడి,హానికర చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపాల్ వాహనాలకు అందించాలని తెలిపారు. లేనిచో నాబెవి-2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడును.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ , ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్,రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, హేమంత్, జవాన్లు లు,మున్సిపాల్ సిబ్బంది,పాల్గొన్నారు.

## నగదు బహుమతి గెలుచుకున్న సాగంటి చిత్రం




ఇంద్రప్రభ ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ జ్యోతిరావు పూలే, భీమ్ రావు అంబేద్కర్ జయంతుల సందర్బంగా జాషువా సాంస్కృతిక వేదిక - ఎం బి వి కె ఫోరమ్ ఫర్ ఆర్టిస్ట్స్ నిర్వహిస్తున్న కుల రహితం - సమాజ హితం వారోత్సవాల్లో భాగంగా కుల రహిత సమాజం అనే అంశం పై చిత్ర కళా పోటీలు నిర్వహించగా హనుమకొండ గోపాలపురానికి చెందిన ప్రముఖ ఆర్టిస్ట్ సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ అధినేత డాక్టర్ మంజుల సాగంటి చేతిలో రూప్పం దిద్దుకున్న చిత్రం ప్రోత్సాహక నగదు బహుమతి గెలుచుకుంది.. ఈ నెల 11 వ తేదీన ఆమె వేసిన చిత్రం విజయవాడలో జరిగే ప్రదర్శన లో స్థానం సంపాదించుకుంది.. అదే రోజు జరిగే అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం లో ఆమె బహుమతి అందుకోనున్నారు... ఈ గెలుపు ఆమెకి మరింత ప్రోత్సాహన్ని ఇచ్చిందని ఆమె సంతోషం వ్యక్తం చేసారు...

## సంఘభవన నిర్మాణం కు శంకు స్థాపన



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 10 రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ గ్రామంలో 20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి, 10 లక్షలతో మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ .గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి తిలకం పెట్టీ,డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికిన మహిళా సంఘ సభ్యులు,గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి ఐజు మిలింద్ సర్పంచ్ పరాచ శంకర్,ఉప సర్పంచ్ మల్లయ్య , ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి ,మండల నాయకులు కోల శ్రీనివాస్ రవీందర్ రావు ఏనుగు మల్లారెడ్డి సంధ్యారాణి సురేందర్ నాయక్ గన్నే రాజిరెడ్డి,శేఖర్ రెడ్డి,తంగేళ్ళ రమేష్,మొకీద్, కొండల్ రెడ్డి,మున్ను,తిరుపతి గౌడ్ ప్రసాద్ వార్డు సభ్యులు మండల గ్రామ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలి :

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ :



మంచిర్యాల ఏప్రిల్ 10, సత్యం స్టాఫ్ రిపోర్టర్ ( ఇంద్రప్రభ న్యూస్ ) : ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండలం పొన్నారం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ, సి.సి. రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. నిరుపేదలకు గూడు డు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సద్వినియోగం చేసుకునేలా లబ్ధిదారులకు వివరించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేసవి అయినందున ప్రజలకు త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణ పనులు, పైప్ లైన్ల ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి లతో కలిసి పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మతం మారిన కుల వివక్ష మారట్లేదు

### మతం మారిన కులం మారదు



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 10 చట్ట సవరణతోనే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా మతం మారితే ఎస్సి హోదా కోల్పోతారు అని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు స్పందిస్తూ ఈరోజు జగిత్యాల పట్టణంలోని యేసు రక్తం గార్డెన్స్ లో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో జగిత్యాల జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడారు. దళితులు క్రైస్తవులుగా మారితే ఎస్సి హోదాను కోల్పోతారు అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు స్పందిస్తూ ఈ తీర్పు1950 రాష్ట్రపతి ఉత్తర్వులు క్లాస్ త్రీ పేరాగ్రాఫ్ లో ఉన్నటువంటి దాన్ని బట్టి ఈ తీర్పు ఇవ్వడం జరిగింది. కానీ రాజ్యాంగం ఇచ్చినటువంటి ఆర్టికల్ 24 నుంచి 26 వరకు ఉన్నటువంటి మతస్వాతంత్రపు హక్కును ఉల్లంఘిస్తుంది గనుక ఈ తీర్పును వ్యతిరేకిస్తున్నాము కనుక కేంద్రంలో పార్లమెంట్లో చర్చ జరిపి రాష్ట్రపతి ఉత్తరవును రద్దుచేసి మతం మారిన దళితులకు ఎస్సీ హోదా కల్పించాల్సిందని కోరడం జరిగింది.ఎస్సి హోదా కల్పించేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వివక్షను గమనించి సహకరించాలని కోరారు. దళితులు క్రైస్తవ మతంలోకి మారిన గ్రామాలలో సమాజంలో మరి ఇతర బీసీ వర్గాలలో ఎలాంటి ప్రజల మధ్యలో సంచరించిన క్రైస్తవులుగా మారినప్పటికిని వీరు దళిత కులస్తులు అని వివక్ష ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా బీసీలతో సమానంగా రిజర్వేషన్లో రాజకీయంగా పోటీ చేసినప్పటికీ క్రైస్తవులుగా మారిన గాని వీరు దళితులే కదా అనే వివక్ష సమాజంలో ఉన్నది. కావున సమాజంలో ఎదుర్కొంటున్న వివక్షను దృష్టిలో ఉంచుకొని చట్ట సవరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బడుగు లాజరస్ గారు, ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్ గారు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ విరిగిరాల తిమోతి చంద్రనీలయ్య గారు, జాయింట్ సెక్రటరీ దులూరి ప్రసాద్ గారు తదితర పాస్టర్లు క్రైస్తవులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు ఆధునిక దేవాలయాలు

### నూతన గ్రంథాలయ భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీగణేష్



ఇంద్రప్రభ, కంటోన్మెంట్, ఏప్రిల్ 10 : నేటి తరానికి జ్ఞానాన్ని సమకూర్చేందుకు గ్రంథాలయాల ఆవశ్యకత ఎంతైనా ఉందని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. శుక్రవారం కంటోన్మెంట్ నియోజకవర్గం 7వ వార్డు తిరుమలగిరిలోని, కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రంథాలయ భవన ప్రారంభోత్సవానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ డాక్టర్ రియాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మదా లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ...గ్రంధాలయాలు ఆధునిక దేవాలయాలని, ఉద్యోగాన్వేషణలో ఉన్న నిరుద్యోగులకు గ్రంధాలయాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, విద్యార్థులకు అన్ని రకాల పుస్తకాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు పెద్దపీట వేస్తున్నారని, గత ప్రభుత్వంలా కాకుండా ఈ ప్రజా ప్రభుత్వం ఉద్యోగాలకు నోటిఫికేషన్లతో పాటు పరీక్షలు కూడా నిర్వహించి నియామక పత్రాలను అందిస్తుందని చెప్పారు. గ్రంధాలయాలలో అన్ని పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంటాయని అందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఈడబ్ల్యూఐడిసి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సెక్రటరీ సురేష్ బాబు, లైబ్రేరియన్ నాగవేణి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీసాల రామన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ఆదర్శ్ సురభి.

### మహనీయులను "ఆదర్శ్" ర్శంగా తీసుకుందాం.

### మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటాం :

### మీసాల రామన్న.



ఇంద్రప్రభ, వనపర్తి, ఏప్రిల్ 10 : మహనీయుల జయంతి ఉత్సవాల సంస్కృతిక చైర్మన్, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు, మీసాల రామన్న జన్మదిన సందర్భంగా, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వారి చాంబర్ లో ఘనంగా శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ గంధం నాగరాజు, ఉపాధ్యక్షులు చిరంజీవి ల ఆధ్వర్యంలో కలెక్టర్ చాంబర్ లో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ... మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో, తన జన్మదిన వేడుకలను కలెక్టర్ చాంబర్ లో నిర్వహించడం, సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి, మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులకు, రాజకీయ, ఉద్యమ, ప్రజాసంఘాల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జోగు శాంతన్న, ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు, ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, వనపర్తి మండల అధ్యక్షులు మాస తిరుపతి, గద్వాల కరుణాకర్, గద్వాల్ రమేష్, జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ సమస్యలపై సీఎస్‌ను కలిసిన

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి డంపింగ్ యార్డ్ రద్దు సహా పలు అంశాలపై వినతి



హుజురాబాద్ ఏప్రిల్ 10 ఇంద్రప్రభ: హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పలు కీలక సమస్యలపై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ను కలసి వినతి పత్రం సమర్పించారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను సమగ్రంగా వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.డంపింగ్ యార్డ్‌పై తీవ్ర అభ్యంతరంహుజురాబాద్ నియోజకవర్గంలోని సిరిసపల్లి గ్రామంలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్న డంపింగ్ యార్డ్‌పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ డంపింగ్ యార్డ్ కారణంగా హుజురాబాద్ మండలం మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాలన్నీ తీవ్ర కాలుష్యానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ ప్రాజెక్ట్ అమలైతే పంట పొలాలు, సాగునీరు, తాగునీటి వనరులు మరియు వాతావరణం తీవ్రంగా ప్రభావితమవుతాయని, స్థానిక ప్రజల జీవన విధానం దెబ్బతింటుందని ఆయన పేర్కొన్నారు. నూతన విత్తన ఉత్పత్తికి అనుకూలమైన సమశీతోష్ణ వాతావరణం కలిగిన హుజురాబాద్ ప్రాంతాన్ని "వేస్ట్ టు ఎనర్జీ" పేరుతో కాలుష్య కేంద్రంగా మార్చడం అన్యాయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను రద్దు చేయాలని సీఎస్‌ను కోరారు.కల్వల ప్రాజెక్ట్‌పై నిర్లక్ష్యంమానకొండూరు నియోజకవర్గంలోని శంకరపట్నం మండలం కల్వల గ్రామంలో నిర్మించాల్సిన కల్వల ప్రాజెక్ట్‌పై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సుమారు 70 కోట్ల రూపాయల వ్యయంతో డీపీఆర్‌లు సిద్ధం చేసినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం పనులు ప్రారంభించకపోవడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే హుజురాబాద్ నియోజకవర్గంలో 6000 ఎకరాలకు పైగా వ్యవసాయ భూములకు సాగునీరు, తాగునీరు అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. రైతుల భవిష్యత్తు దృష్ట్యా ఈ ప్రాజెక్ట్‌ను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అసంపూర్తిగా ఉన్న రహదారులు --- ప్రజల ఇబ్బందులునియోజకవర్గంలోని పలు రహదారుల నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. వీణవంక మండల కేంద్రంలో నాలుగు వరుసల రహదారి నిర్మాణం పూర్తికాకపోవడం, జమ్మికుంట, ఇల్లంతకుంట, హుజురాబాద్ మండలంలో ప్రధాన రహదారులు రాచపల్లి నుండి నాగంపేట, రాచపల్లి నుండి బూజునూర్, కనుకులాగిద్ద నుండి చెల్పూర్ రోడ్లు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో అర్ధాంతరంగా నిలిచిపోవడం అభివృద్ధి లోపాన్ని సూచిస్తున్నాయని విమర్శించారు. ఈ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.పెండింగ్ బిల్లుల విడుదలపై విజ్ఞప్తినియోజకవర్గంలో ఇప్పటికే పూర్తయిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. కాంట్రాక్టర్లు మరియు పనులు చేపట్టిన సంస్థలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వెంటనే బిల్లులను విడుదల చేయాలని సీఎస్‌ను కోరారు.

## కొండగట్టుకు సుప్రీమ్'హీరో

### అంజన్న మొక్కులు తీర్చుకున్న సాయి ధరమ్ తేజ్



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 10 జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని ప్రముఖ తెలుగు సినీ నటుడు సాయిధరమ్ తేజ్ అత్యంత భక్తి శ్రద్ధలతో సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ఘన స్వాగతం పలికి, పూర్ణకుంభంతో ఆహ్వానించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామివారి సన్నిధిలోకి చేరుకున్న ఆయన గాఢ భక్తితో నమస్కరించి దర్శనం చేసుకున్నారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తన మనోభిలాషలు నెరవేరాలని ప్రార్థిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. కొండగట్టు అంజన్నపై తనకున్న విశ్వాసాన్ని వ్యక్తపరుస్తూ కొంతసేపు ధ్యానంలో మునిగిపోయారు.ఆలయంలో నెలకొన్న పవిత్రత, భక్తి వాతావరణం ఆయనను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది.దర్శనం అనంతరం ఆలయ అర్చకులు సాయిధరమ్ తేజ్‌కు వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి శాలువా కప్పి సత్కరించి, స్వామివారి లడ్డూ ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ నీలం రవి, ఆలయ పర్యవేక్షకులు ఉపాధ్యాయ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.భక్తి పరవశంలో స్వామివారిని దర్శించిన సాయిధరమ్ తేజ్ దర్శనం ఆలయానికి విచ్చేసిన భక్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## కేంద్రం ప్రభుత్వం చేపడుతున్న పథకంలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలి.



ఆదిలాబాద్ -ఇంద్రప్రభ ప్రతినిధి: ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ భారతీయ జనతా పార్టీ పండిత్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవార,బేల,జైనథ్, భోరాజ్,సత్నాల మండల కార్యకర్తలకు వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోఎంపీమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వశీ చేపడుతున్న పథకాలు వివరించారు.ఈ పథకాలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాలని ఎంపీ పిలుపుఇచ్చారు.ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మనంద్,ఆయా మండలంల బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 10 రాయికల్ మండలం మైతాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి వేధింపులు భరించలేక పదవతరగతి విద్యార్థి దుగ్గిళ్ల అక్షయ్ గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడనీ,మరణించిన విద్యార్థి కుటుంబానికి న్యాయం జరగాలని హెచ్ ఎం ని వెంటనే అరెస్ట్ చేయాలని రాయికల్ మైతాపూర్ ప్రధాన రహదారి పైన ధర్నా నిర్వహించిన యాదవ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు గణవేణి మల్లేష్ యాదవ్ మైతాపూర్ గ్రామ వార్డ్ మెంబర్లు బుస గంగ మల్లయ్య, అనుమాండ్ల రామ సత్యనారాయణ, తోగిటి నవీన్, భూపెల్లి పరమేష్, బత్తిని శ్రీనివాస్, వంగ మల్లయ్య, రెబ్బాస్ మల్లన్న గ్రామస్తులు యాదవ సంఘ నాయకులు ప్రజా ప్రతినిధులు విద్యార్థులు మహిళలు పాల్గొన్నారు

### సహారా బాధితులకు వెంటనే నగదు చెల్లించాలని డిమాండ్ చేస్తూ...

## ఏప్రిల్ 13న సిరిసిల్ల కలెక్టరేట్ వద్ద ధర్నా:

### : సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్



రాజన్నసిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 10,ఇంద్రప్రభ : సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన బాధితులందరికీ ఎలాంటి షరతులు లేకుండా, వెంటనే నగదు చెల్లించాలని డిమాండ్ చేస్తూ.... ఏప్రిల్ 13 సోమవారం రోజున సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధిక వడ్డీ వస్తుందని, భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడుతుందని కోట్లది మంది ప్రజలు సహారాలో పొదుపు చేసుకున్నారని తెలిపారు. 2023లో సంస్థ అధినేత సుబ్రతా రాయ్ మరణం, కంపెనీ మూతపడటంతో,డిపాజిటర్లు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు.... ఆస్తులను జప్తు చేసి, ఏడాదిలోపు డబ్బులు చెల్లించాల్సి ఉన్నా, కేంద్ర ప్రభుత్వం అనేక నిబంధనలు పెడుతూ కాలయాపన చేస్తోందని విమర్శించారు. కేవలం 10 వేల నుండి 50 వేల లోపు ఉన్న వారికి మాత్రమే చెల్లిస్తూ,మిగతా వారికి అన్యాయం చేస్తున్నారని, బాధితులు కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగిపోయారని చెప్పారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, డిపాజిటర్లందరికీ పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జవ్వాజి విమల, కోడం రమణ, జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ, అన్నల్దాస్ గణేష్, సిరిమల్లా సత్యం, ఆడెపు రజిత,తదితరులు పాల్గొన్నారు.

### వార్డ్ మెంబర్లకు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం ముగింపు



ఇంద్రప్రభ పగడపల్లి ఏప్రిల్ 10 జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డ్ మెంబర్ల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం శుక్రవారంరోజున శిక్షణ కార్యక్రమం పూర్తి కావడం జరిగింది ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి శిక్షణలో కార్యక్రమంలో పాల్గొని శిక్షణలో పాల్గొన్న వార్డు సభ్యులందరికీ సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు

## నిబంధనలకు అనుగుణంగా అర్జీలు పరిష్కరించాలి

## చెరువుల సరిహద్దులు గుర్తించాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### భూ భారతి, సాదాబైనామా, వెట్ ల్యాండ్స్, డీమ్డ్ ఫారెస్ట్ అంశాలపై

### రెవెన్యూ, అటవీ శాఖ, నీటి పారుదల, సర్వే అధికారులతో సమీక్ష



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -10, ఇంద్రప్రభ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా భూభారతి, సాదా బైనామా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భూ భారతి, సాదాబైనామా, వెట్ ల్యాండ్స్, డీమ్డ్ ఫారెస్ట్ అంశాలపై రెవెన్యూ, అటవీ శాఖ, నీటి పారుదల, సర్వే అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలో శుక్రవారం జిల్లా అటవీ శాఖ అధికారి బాలామణి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... భూ భారతి, సాదాబైనామా కింద వచ్చిన అర్జీలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాలు, రెండు మున్సిపాలిటీల పరిధిలో ఉన్న చెరువులు, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు వెట్ ల్యాండ్స్ కింద వస్తాయని వివరించారు. రెవెన్యూ అధికారులు, సర్వే శాఖ, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా చెరువులు ఏ సర్వే నంబర్ లో ఉన్నాయి? వాటి విస్తీర్ణం, వాటి సరిహద్దులు గుర్తించాలని ఆదేశించారు. గ్రామాల్లో రెవెన్యూ శాఖకు సంబంధించిన నిరుపయోగ భూముల్లో డీమ్డ్ ఫారెస్ట్ కింద అటవీ శాఖ అధికారులు అభివృద్ధి చేస్తారని తెలిపారు. తహసీల్దార్లు తమ పరిధిలోని చౌక ధరల దుకాణాలను తనిఖీ చేయాలని, త్వరలో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తనిఖీ చేసి ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జిల్లా సర్వే అధికారి శ్రీనివాస్, నీటి పారుదల శాఖ అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

### సెల్ టవర్ బ్యాటరీల చోరీలకు

## పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర ముఠా అరెస్టు



ఇంద్రప్రభ ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ శివారు ప్రాంతాల్లోని సెల్ టవర్ల సంబంధించిన బ్యాటరీలను చోరీలకు పాల్పడుతున్న ముఠాలోని ఐదుగురిని హసన్‌పర్తి పోలీసులు అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. పట్టుబడిన నిందితుల నుండి పోలీసులు సుమారు 1లక్ష 98వేల రూపాయల విలువ గల 144 సెల్ టవర్ బ్యాటరీలు, 2లక్షల 60వేల రూపాయల నగదు, రెండు ట్రాలీలు , రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితులందరు నల్గొండ జిల్లాకు చెందిన కొంపెల్లి గణేష్ (27), బొంగారం సుధాకర్ (30), తన్నీరు శివాజీ (26), భీమనబోయిన నరసింహ (31), గడగోజు సురేష్ (25)లు గుర్తించడం జరిగింది.ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ పోలీసులకు పట్టుబడిన నిందితుల్లో ప్రధాన నిందితుడైన గణేష్ (డ్రైవర్) మిగితా మిగితా ఇద్దరు నిందితులైన సుధాకర్,శివాజీలకు జనరేటర్ మరమ్మత్తులు, సెల్ టవర్ పనులకు పరిజ్ఞానం కలిగి వుండటంతో ముఠాగా ఏర్పడి, సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో సెల్ టవర్లపై పరిజ్ఞానం కలిగి వుండటంతో సెల్ టవర్లకు వినియోగించే బ్యాటరీల్లోని కొన్నింటి తప్పించడం ద్వారా సెల్ టవర్ పనితీరులో ఎలాంటి సమస్యలు రావని గుర్తించిన నిందితులు సెల్ టవర్ బ్యాటరీలను చోరీలు చేసేందుకుగా సిద్ధపడి ఈ ముగ్గురు నిందితులు సెల్ టవర్‌లోని బ్యాటరీలను చోరీ చేసి మహరాష్ట్రలోని గచ్చిరోలి ప్రాంతంలో విక్రయించి వచ్చిన డబ్బుతో ముగ్గురు నిందితులు జల్సాలు చేసేవారు. ఇదే సమయంలో రాత్రి సమయాల్లో చెరువుల్లో చేపలను చోరీలకు పాల్పడే మిగితా ముఠా సభ్యులు సైతం కలవడంతో, ఈ ముఠా సభ్యులు చేపలు చోరీలకు పాల్పడే సమయంలోనే బ్యాటరీలు చోరీ చేసేందుకు అనుకూలంగా వున్న సెల్ టవర్లను గుర్తించిన సెల్ టవర్లలోని బ్యాటరీలను చోరీలకు పాల్పడేవారు. అలాగే చెరువుల్లో చోరీ చేసిన చేపలను నల్గొండ లో తక్కువ ధర విక్రయించేవారు. ఈ తరహాలో నిందితులు వరంగల్ కమిషనరేట్, యాదాద్రి,నల్గొండ,సూర్యపేట జిల్లాల్లో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 13 సెల్ టవర్ బ్యాటరీ చోరీలకు పాల్పడ్డారు. గత నెల మార్చ్ 3వ తారీకున హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని అనంతసాగర్ ప్రాంతంలోని సెల్ టవర్ నుండి 48 బ్యాటరీలకు చోరీకు గురికావడంతో ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు హసన్‌పర్తి పోలీసులు సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత అధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాపు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని ముఠా సభ్యులను గుర్తించిన పోలీసులు నిందితుల కదలికలపై నిఘా పెట్టారు. పక్కా సమచారంతో ఈ రోజు తెల్లవారుజామున నిందితులు చోరీ సొత్తును అమ్మేందుకు హసన్‌పర్తి మండలం, దేవన్నపేట గ్రామ శివారు ప్రాంతంలోని అవుటర్ రింగ్ రోడ్డు టోల్ గేట్ వద్ద వేచి వున్న ముఠాలోని ఐదుగురు సభ్యులను హసన్ పర్తి పోలీసులు అరెస్టు చేసారు. నిందితులు ఇచ్చిన సమచారంతో పోలీసులు చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు.నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, హసన్‌పర్తి ఇన్స్‌స్పెక్టర్ చేరాలు,యస్ ఐ లు దేవేందర్, సుజిత్ రెడ్డి, కానిస్టేబుళ్ళు క్రాంతి కుమార్,బావు సింగ్,వెంకట స్వామి, భరత్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# దూరభారం తగ్గించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ఇంద్రప్రభ న్యూస్ ఏప్రిల్ 10 జగిత్యాల జిల్లా మేడిపల్లి ఉమ్మడి భీమారం మండలంలోని, ఒడ్యాడ్ గ్రామ ప్రజల మరియు వద్దెరకాలని ప్రజల రవాణా సౌకర్యాలను, మెరుగుపరచే దిశగా, మరో ముందడుగు పడింది, ఎన్నో ఏళ్ళ కల నెరవేరింది. గతంలో బస్టాండ్ వరకు వచ్చే బస్సు వద్దెర కాలనీ వాసులకు కి.మీ. మేర నడవాల్సి ఉండేది. ఇప్పుడు దూర భారం తగ్గించి వద్దెర కాలనీ వరకు, నూతన బస్సు సర్వీసును నడిపించాలన్న సమస్యను, సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి బస్సు సర్వీసు ఏర్పాటు చేశారు. గ్రామ మహిళలు, ప్రజలు, యువకులు ఈ సర్వీసుకు పాలాభిషేకం చేసి, పూలమాలలు అరటి ఆకులతో అలంకరించి, సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. బస్సు ప్రారంభోత్సవ సందర్భంగా సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ మాట్లాడుతూ, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు సులభంగా చేరుకునే విధంగా ఈ కొత్త బస్సు సేవ ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. ఎన్నో సంవత్సరాల కాలం నుండి ఎదురుచూస్తున్న బస్సు గౌరవ ఎమ్మెల్యే ఆది శీనన్న గారి ద్వారా కల సాకారమయ్యిందన్నారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఈ గ్రామం తరపున ధన్యవాదాలు,తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ నూతన బస్సు ప్రారంభంతో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా దూర ప్రాంతాల ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంతెన భరత-రాజేందర్, వార్డ్ సభ్యులు సూరు రమేష్, ఉడుగుల వివేక్, మేకల రాజేందర్, పంబల శంకర్, కరుకూరి రాకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగంపెల్లి గంగారాజం, ఆవ సాగర్, కారోబార్ గంగనర్సయ్య(చంటి ), బద్ధం పెద్ద గంగారెడ్డి, మేకల మహేష్, సూరు శేఖర్, మల్లేశం, వెంకటేష్, లక్కీ రాజేందర్, శ్రీనివాస్, స్వామి, గణేష్, అరవింద్, నవీన్, నర్సయ్య తదితరులు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని

## బి ఆర్ ఎస్ నాయకుల పిలుపు

### గెలిచిన జట్టుకు 2 లక్షల నగదు బహుమతి





రాజన్నసిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 10,ఇంద్రప్రభ : క్రీడల ద్వారా యువతలో నైపుణ్యాన్ని వెలికితీయాలనే సంకల్పంతో..వేములవాడ అర్బన్ మండలం, అనుపురం ఇస్లాం నగర్‌లోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో... 'కేసీఆర్ కప్' క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి అన్నారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు... ఈ క్రీడా పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మ్యాకల రవి మాట్లాడుతూ...క్రీడాకారుల సౌకర్యార్థం క్రికెట్ గ్రౌండ్‌ను చదును చేసి,అన్ని హంగులతో సిద్ధం చేసినట్లు తెలిపారు. కేవలం రాజకీయాలే కాకుండా, క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి గ్రామం, ఎంపీటీసీ పరిధి నుంచి ఒక టీమ్‌ను ఎంపిక చేసి, ఈ పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. మండల స్థాయిలో విజేతగా నిలిచిన జట్టుకు 50,000 రూపాయల నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు 25,000 రూపాయల నగదు బహుమతి అందజేయనున్నారు. మండల స్థాయిలో గెలిచిన జట్లు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటాయని, అక్కడ విజేతగా నిలిచిన టీమ్‌కు 2 లక్షల రూపాయలు, రన్నరప్ టీమ్‌కు 1 లక్ష రూపాయల భారీ బహుమతులను కేటీఆర్ అలాగే లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా అందజేస్తామని వివరించారు. ఈ పోటీల్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ వంటి ఇతర ప్రత్యేక బహుమతులు కూడా ఉంటాయని తెలిపారు. శనివారం రోజు నుండి ప్రారంభం కానున్న ఈ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని,విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆర్ సి రావు, సర్పంచ్ లు ఊరడి రాజిరెడ్డి, రెడ్డవేణి పరశు రాములు, గొట్ల కుమార్, నాయకులు రంగు రాములు , వాసాల శ్రీనివాస్, కొండపల్లి వేంకట రమణారావు, బండారి శ్రీనివాస్, సందీప్ తో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### "అన్నా.నన్ను దేవుడే పంపిండు మీతో కలిసి పని చేయమని..'

### -- కేసీఆర్ ని కలిసిన సందర్భంగా.. మాజీ మంత్రి జీవన్ రెడ్డి భావోద్వేగం.



(ఇంద్రప్రభ),కోరుట్ల,ఏప్రిల్,(10) - ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రులు,పార్టీ ముఖ్య నేతలు.- బీఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్ రావు తో ఎర్రవెల్లి నివాసంలో,మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి.శుక్రవారం నాడు మర్యాదపూర్వక భేటీ అయ్యారు. నివాసానికి చేరుకున్న జీవన్ రెడ్డికి, పుష్పగుచ్ఛాలందించి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రులు, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ .రమణ, కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్,మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్,మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల .విద్యాసాగర్ రావు,పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రాగిడి లక్ష్మారెడ్డి తదితరులున్నారు.జీవన్ రెడ్డి తోపాటు వచ్చిన వారిలో,వారి కుమారులు, జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు తదితరులున్నారు." అన్నా.నన్ను మీతో కలిసి పనిచేయమని దేవుడే పంపిండు.."కేసీఆర్ తో భేటీ సందర్భంగా జీవన్ రెడ్డి భావోద్వేగాలను నిరంతరం తన నియోజకవర్గం,జిల్లా ప్రజలు,రైతుల గురించి ఆలోచన చేసే రైతు నాయకుడు,తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.తెలంగాణ సాధకుడు రైతు బాంధవుడు బిఆర్ఎస్ అధినేత కెసీఆర్ కలయిక సందర్భంగా భావోద్వేగ వాతావరణం నెలకొంది.కేసీఆర్ ని కలిసిన సందర్భంగా జీవన్ రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. "తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్న దాని,మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు.అన్నా. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్లకైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా వుంది అన్నా.."అంటూ తన మనసు మాటను భావోద్వేగంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి వ్యక్తం చేశారు. కాగా.జీవన్ రెడ్డిని అనునయిస్తూ,వారిని అప్యాయంగా దగ్గరికి తీసుకున్న కేసీఆర్,వారిని హృదయపూర్వకంగా ఆలింగనం చేసుకొని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు.కాసేపు ఇష్టాగోష్టి తర్వాత జీవన్ రెడ్డి బృందాన్ని లంచ్ ఆథిధ్యానికి కేసీఆర్ ఆహ్వానించారు.

## పోషణ్ పక్వాడలో బాగంగా అమ్మమ్మ నానమ్మ కథలు

## గ్రామ సర్పంచ్ యాగండ్ల సంజన శ్రీనివాస్ ఆధ్వర్యంలో



ఇంద్రప్రభ న్యూస్ ఏప్రిల్ 10 జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం, మేడిపల్లి సెక్టార్ కొండాపూర్ గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రంలో జగిత్యాల ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ సి డి పి ఓ మమత మరియు, గ్రామ సర్పంచ్ యాగండ్ల సంజన శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో, పోషణ్ పక్వాడ లో బాగంగా పోషణ్ కథలు కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం 2018 లో పోషణ మాసం ని ప్రారంభించింది. ఈ పోషణ్ పక్వాడ్ ఎనిమిదో కార్యక్రమం.ఇది ముఖ్యంగా పిల్లలు 0-6 సంవత్సరాల లో ఎక్కువ బ్రెయిన్ అభివృద్ధి జరుగుతుంది.0-3 పిల్లలు ఇళ్లల్లో వుంటారు. కావున కుటుంబ సభ్యులు పిల్లలపై శ్రద్దతో వారి మైలు రాళ్లు ప్రకారం ప్రాథమిక దశలో వైఖల్యాలు గుర్తించాలని వారికి తెలిపారు.ల్లులు, పిల్లలు ఇళ్లల్లో స్థానికంగా లభించే ఆకు కూరలు, కూరగాయలతో పౌష్టికహారం తీసుకోవాలన్నారు. మూడు నెలల పిల్లలు పక్కలు తిప్పడం, మెడలు ఎత్తడం, నవ్వడం, ఊ ఆ శబ్దాలు చేయడం, అద్దంలో చూడడం, రంగులు ఇష్టంగా మల్లించి చూడడం, స్వతంత్రంగా నిలబడడం, నడవడం, లాంటివి వయసుకు తగినట్లు లక్షణాలు గుర్తించాలి అని తెలిపారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలు వినియోగించుకోవాలన్ రు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ యాగండ్ల సంజన శ్రీనివాస్ గౌడ్ ,ఉప సర్పంచ్ అనుమాండ్ల లక్ష్మి శంకర్ , పంచాయతీ కార్యదర్శి ఎస్ డి ఇషాక్ ,సి డి పి ఓ సూపెర్వైసర్ షైనిమాథ్యూ, ఏ ఎన్ ఏం ఊర్మిళ, ఆశవర్కర్స్, అంగన్వాడీ టీచర్ రేణుక, ఆయాలు, గర్భిణీ, బాలింతలు, తల్లులు, పిల్లలు కిషోర బాలికలు పాల్గొన్నారు.

### 26వ తేదీ నుంచి స్వీయ గణన

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### రాష్ట్ర జనాభా గణన కార్యాలయము జేడీ సుబ్బరాజుతో

### కలిసి జన గణన 2027 పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -10, ఇంద్రప్రభ : ఈ నెల 26వ తేదీ నుంచి స్వీయ గణన (ఒవశ్రీట వఆబఏవతీ-ఖ్ఱశీఅ) ప్రక్రియ మొదలు కానున్నదని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జన గణన 2027లో భాగంగా మొదటి దశ ఇండ్ల గణనపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రాష్ట్ర జనాభా గణన కార్యాలయము జేడీ సుబ్బరాజు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ముఖ్య ప్రణాళిక శాఖ అధికారులు, ఆర్డీవోలు, ఛార్జ్ అధికారులు తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారితో శుక్రవారం ప్రిన్సిపల్ గణన అధికారి, జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ నెల 26 వ తేదీ నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు స్వీయ గణన (సెల్ఫ్ ఏనుమేరేషన్ ) జిల్లాలో నిర్వహించనున్నామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది జిల్లాలోని ప్రజాప్రతినిధులు స్వీయ గణన చేసుకోవాలని పేర్కొన్నారు.సర్పంచులు, కౌన్సిలర్ లు, వార్డు మెంబర్ లు, ఇతర ప్రభుత్వ/ ప్రైవేట్ ఉద్యోగులు వారి మొబైల్ ఫోన్ల ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.జనాభా గణన మొదటి దశకు సంబంధించి శిక్షణ తరగతులు ఈ నెల 20 వ తేదీ నుంచి నిర్వహించనున్నారని వెల్లడించారు. సీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా హౌస్ లిస్టింగ్ బ్లాక్ క్రియేషన్, కార్వింగ్ ఈ నెల 11వ తేదీ లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 16 వ తేదీన జిల్లాలో ఇప్పటికే ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లుగా నియమించిన వారికి సంబంధించిన ఉత్తర్వుల కాపీలు, గుర్తింపు కార్డులు జారీ చేయాలని సూచించారు. శిక్షణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, సరైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సమావేశంలో జన గణన జిల్లా ఇంచార్జి తిరుపతి, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ముఖ్య ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

### ఆడ పిల్లలను జన్మనిస్తుందనే సాకుతో భార్య ఇద్దరు పిల్లలను హత్య



ఇంద్రప్రభ ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ లిరాష్ట్ర వ్యాప్తంగా సంచలంగా మారిన భార్య ఇద్దరు బాలికల హత్యకు సంబంధించి కేసులో హత్య గురైన మృతురాలి భర్తతో పాటు ఈ హత్యలకు పరోక్షంగా కారణంగా నిలిచిన మరో మరో తొమ్మిడి మందిని పోలీసులు అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ప్రధాన నిందితుడు వరంగల్ జిల్లా, పున్నెలు గ్రామానికి చెందిన యం.డి అజారుద్దీన్ (29)తో పాటు, నిందితుడి కుటుంబ సభ్యులు పున్నెలు గ్రామానికి చెందిన యం.డి చాంద్‌పాషా (49),యం.డి సలీహా (45), యం.షరోద్దీన్ (25)లతో పాటు బసిక స్రవంతి(32),కడిపికొండ, బాల్నె పార్థు (47) నెక్కొండ, బొమ్మెర మనోహర్(39), గీసుగొండ, లింగాల నరేష్(37), కొండపర్తి, సాట్లరాజు (32),పున్నెలు, వాకుదోట్ భద్రు (60),ఎనుగల్లు చెందిన వారిని పోలీసులు అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు డా. బాల్నె పూర్ణిమ, డా. ఎస్.రవళీ ప్రస్తుతం పరారీలో వున్నారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ మీడియాకు వివరాలను వెల్లడిస్తూ ఐనవోలు మండలం పున్నెలు గ్రామానికి చెందిన ప్రధాన నిందితుడు అజారుద్దీన్ ఇదే గ్రామానికి చెందిన మృతురాలు ఫరహాత్‌ను 2016 సంవత్సరంలో ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి హుమేరా (09), ఆయేషా (06) జన్మనిచ్చారు. కాని నిందితుడి కుటుంబ సభ్యులకు కుమారుడు పుట్టాలని కోరిక వుండేది. 2021, 2022 సంవత్సరాల్లో మృతురాలు గర్భం దాల్చడంతో తిరిగి అడ పిల్లకు జన్మనిస్తుందనే అపనమ్మకంతో ప్రధాన నిందితుడితో పాటు అతని కుటుంబ సభ్యులు పున్నెలు గ్రామానికి చెందిన మందుల షాపు నిర్వహిస్తున్న సట్ల రాజు,తో పాటు మిగితా నిందితులు ఆర్.యం.పి నరేష్, ల్యాబ్ టెక్నిషియన్ మనోహర్, కాజీపేటలోని సురక్షా హస్పటల్ డాక్టర్ రవళి, నర్సు స్రవంతి, నెక్కొండకు చెందిన ఉపేందర్ హస్పటల్ డాక్టర్ పూర్ణిమల సహకారంతో నిందితుడు మృతిరాలికి లింగా నిర్ధారణ చేయించి పుట్టబోయేది ఆడ పిల్లయని నిర్ధారించుకోని మృతురాలికి ఇష్టం లేకున్నా రెండు దఫాలు నిందితుడు మృతురాలికి ఆబార్షన్ చేయించడం జరిగింది.ఇదే సమయంలో నిందితుడి దూరపు బంధువైన మైనర్ బాలికపై ప్రేమ పెంచుకున్న నిందితుడు పెళ్ళి చేసుకుంటాను అని మైనర్ బాలికకు నిందితుడు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడంతో నీకు ఇంటకు ముందే పెళ్ళి అయి ఇద్దరు పిల్లలు వున్నారు. నేను నిన్న పెళ్ళి చేసుకోనని మైనర్ బాలిక నిరాకరించడంతో, తనకు భార్య పిల్లలు వుండటం కారణంగానే మైనర్ బాలిక పెళ్ళి అంగీకరించడం లేదని భార్య పిల్లలపై కక్ష్య పెంచుకున్నాడు నిందితుడు. ఇదే సంవత్సరం మార్చ్ నెలలో మృతురాలు ఫరహాత్ గర్భం దాల్చడంతో తమకు తిరిగి ఆడపిల్ల జన్మనిస్తుందనే భయంతో నిందితుడుతో పాటు తల్లిదండ్రులు, తమ్ముడు అబార్షన్ చేయించుకోవాల్సిందిగా పలుమార్లు మృతురాలితో గోడవ పడేవాడు. అలాగే తను ప్రస్తుతం ప్రేమిస్తున్న బాలికను పెళ్ళి చేసుకోవాలంటే భార్య,పిల్లలు బ్రతికుండగా సాధ్యం కాదని, వారిని చంపడం ద్వారా ఇది సాధ్యమని నిర్ణయించుకున్నాడు నిందితుడు. ఇందుకోసం నిందితుడు తాను అనుకున్న ప్రణాళిక ప్రకారం ఈ నెల 1వ తారీఖు రాత్రి సుమారు 7.50 గంటలకు ఐసు క్రీం తినిపిస్తానని భార్య పిల్లలను తాను నిర్వహిస్తున్న స్విమ్మింగ్ పూల్ వద్దకు కారులో తీసుకరావడం జరిగింది. ప్రణాళిక ప్రకారం నిందితుడు ముందుగానే స్విమ్మింగ్ పూల్ వద్ద సిసి కెమెరాలు, కరెంటు నిలిపి వేయడంతో స్విమ్మింగ్ చేరుకున్న మృతులను నిందితుడు బలవంతంగా స్విమ్మింగ్‌లోకి నెట్టివేసి స్విమ్మింగ్ పూల్‌లో పడిపోయిన భార్య పిల్లలను బలవంతంగా వారు చనిపోయేవరకు వారిని నీటిలో ముంచి దారుణంగా హత్య చేసాడు. ఈ ముగ్గురిని హత్య చేసిన అనంతరం నిందితుడు వీరు మరణించినట్లుగా నిర్ధారించుకోని తన భార్య పిల్లలు స్విమ్మింగ్ పూల్‌లో పడి మృతి చేందారని ప్రచారం చెశాడు. మృతిరాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు తమకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడు ఆజారుద్దీన్ తన భార్య పిల్లలలను దారుణంగా హత్య చేసినట్లుగా నిర్ధారణకు వచ్చారు. పట్టుబడిన నిందితుల్లో స్రవంతి పై మూడు కేసులు, డా. పార్ధు మీద నాలుగు కేసులు, ప్రస్తుతం పరారీ లో వున్న డా. పూర్ణిమ పై నాలుగు కేసులు ఉన్నట్లుగా పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ హత్యలకు పాల్పడిన నిందితుడి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో, నిన్న సాయంత్రం పోలీసులకు పట్టుపడటం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ కేసును పరిష్కరించడంతో పాటు నిందితుడుని పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసీపీ వెంకటేష్ పర్వతగిరి సిఐ రాజగోపాల్, గీసుగొండ ఇన్స్ స్పెక్టర్ విశ్వేశ్వర్,మామూనూర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్, ఐనవోలు ఎస్., పర్వతగిరి, మామూనూర్ ఎస్.ఐ లు శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీకాంత్, కానిస్టేబుళ్లు హేమకుమార్, శ్రీనివాస్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# లీప్ ఇయర్ లో జన్మించి, అత్యంత వృద్ధాప్యంలో ( 81 ఏళ్లు) ప్రధాని పదవి చేపట్టి రికార్డ్ సృష్టించిన భారతరత్న... మొరార్జీ దేశాయ్

## -- విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు

వేములవాడ టౌన్, ఏప్రిల్ 10, ఇంద్రప్రభ : భారతదేశపు నాలుగవ ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ 31వ వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో మొరార్జీ దేశాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " భారతదేశం నాలుగవ ప్రధానమంత్రి మరియు కాంగ్రెసేతర ప్రభుత్వానికి నాయకత్వం వహించిన మొదటి ప్రధాని మొరార్జీ దేశాయి అని, అత్యంత వృద్ధాప్యంలో (81 ఏళ్లు) ప్రధాని పదవి చేపట్టిన రికార్డు ఆయనదేనని, గాందేయవాదిగా క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన ఆయన, ఉప ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, బొంబాయి ముఖ్యమంత్రిగా సేవలు అందించారని, గుజరాత్ లోని భడేలి గ్రామంలో 1896 ఫిబ్రవరి 29న జన్మించారని, ఈయన 4 ఏళ్లకు ఒకసారి వచ్చే లేపు సంవత్సరంలో జన్మించడం విశేషమని, 1918 లో డిప్యూటీ కలెక్టర్ గా ఉద్యోగం చేసిన 1930లో దానిని వదిలి మహాత్మా గాంధీ పిలుపు మేరకు స్వాతంత్ర్య ఉద్యమంలో (సత్యాగ్రహం )చేరారని, 1952 లో బొంబాయి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, అనంతరం కేంద్ర మంత్రిగా పనిచేశారని, 1975 లో ఎమర్జెన్సీ సమయంలో జైలుకు వెళ్లారని, 1977 ఎన్నికల్లో జనతా పార్టీ తరపున ఘనవిజయం సాధించి కాంగ్రెసేతర ప్రధానిగా బాధ్యతలు చేపట్టారని, ఎమర్జెన్సీ తర్వాత 1977 లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించారని, భారత అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న మరియు పాకిస్తాన్ అత్యున్నత పురస్కారం 'నిషాన్ – గా – పాకిస్తాన్' రెండింటిని పొందిన ఏకైక భారతీయుడని, చైనా, పాకిస్తాన్ లతో సత్సంబంధాలను పెంపొందించడానికి పొరుగు దేశాలతో స్నేహపూర్వక వాతావరణం కోసం కృషి చేశాడని, అంతర్జాతీయంగా దేశాయ్ తన శాంతి ఉద్యమం ద్వారా కీర్తి సంపాదించాడని, ఏప్రిల్ 10, 1995 న ముంబైలో తన 99వ ఏట మరణించారని, 99 ఏళ్ల సుదీర్ఘ కాలం జీవించిన ప్రధానిగా, 81 ఏళ్ల వయసులో ప్రధాని బాధ్యతలు స్వీకరించిన



వ్యక్తిగా రికార్డు సృష్టించారని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా యోగ, ఉచిత వైద్య శిబిరం



గంగాధర, ఏప్రిల్ 10 (ఇంద్రప్రభ ) : 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాల భాగంగా శుక్రవారం ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని పురస్కరించుకుని గంగాధర మండలం మధురానగర్ గ్రామపంచాయతీలో యోగ మరియు ఉచిత మెడికల్ క్యాంపును గ్రామ సర్పంచ్ వేముల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డాక్టర్ శ్రీవాణి రోగులను పరిశీలించి, వారికి అవసరమైన హోమియోపతి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ వేముల భాస్కర్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సిద్ధాంతి చిట్టి, ఏఎంసి డైరెక్టర్ పెంచాల చందు, వార్డు సభ్యులు మేడి సుమన్, యోగ టీచర్ సరస్వతి, ఆశా వర్కర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి--

## --బీఆర్ఎస్ పట్టణ శాఖ....



వేములవాడ ఆర్ సి, ఏప్రిల్ 10, ఇంద్రప్రభ : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్న సందర్భంగా రెండవ బైపాస్ లో క్రీడ ప్రాంగణమును టిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరిట కెసిఆర్ కప్ క్రికెట్ పోటీలు నియోజకవర్గం ఇంచార్జి చెల్మడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువత చెడు వ్యాసనాలకు గురీ కాకుండా క్రీడల పట్ల ఆకర్షితులై పోటిపడాలనీ సూచించారు.కెటిఆర్ యువకులకు క్రీడలకు మంచి అవకాశాలు కల్పిస్తున్నారని,వేసవి సెలవుల నేపథ్యంలో యువతకు ఈ పోటీలు తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకునేందుకు వేదిక కానున్నాయని పేర్కొన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి 50,000/- ద్వితీయ బహుమతి 25000/- వేల చొప్పున నగదు ప్రోత్సాహకంతో పాటు షీల్డు అందజేయనున్నట్లు వివరించారు..... అనంతరం జట్ల పేర్లను నమోదు చేసుకున్నారు..... 28 వార్డులకు గాను రెండు వార్డులకు ఒక్క టీం చోప్పున 14టీంలతో డ్రా లు తీసి షెడ్యూల్ ప్రకారం ఆడించనున్నట్లు తెలిపారు సినియర్ క్రీకెట్ క్రీడాకారుడు పెద్ది రాజు పర్యవేక్షణలో క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు ప్యాక్స్ మాజీ చైర్మెన్ ఏనుగు తిరుపతి రెడ్డి,రామతిర్ధపు రాజు,మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్,గోలి మహేష్,సిరిగిరి చందు, జోగిని శంకర్,నాయకులు గూడూరు మధు,వాసాల శ్రీనివాస్,గుడిసె సదానందం,రేగుల రాజేశం,మామిండ్ల కనకయ్య,పబ్బ మహేశ్,మిర్యాల సంతోష్,జంగిటి సంజీవ్,మంతెన సందిప్,లింగం రాకేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# 1816 రోజులుగా దాతల సహకారంతో.... పేదలకు అన్నదానం

## పేదవారికి ఒక్క పూటైనా కడుపు నిండా భోజనం అందిద్దాం:

## :మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్




రాజన్నసిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 10,ఇంద్రప్రభ : ట్రస్టు ఆధ్వర్యంలో, దాతలు అందిస్తున్న సహకారంతో... 1816 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా,శనివారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.నేటి అన్న దాతలుగా...పుట్టినరోజు సందర్భంగా ఆకోజు వెంకటేశ్వర్లు సుజాత దంపతులు, కుటుంబ సభ్యులు డాక్టర్ జువ్వాడి వెంక టేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు,నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు,దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత కొడుకులు, కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు,హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారన్నారు.మీయొక్క పుట్టిన రోజు, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్య క్రమాలకు పేదలకు, అన్నార్తులకు ఒక్కపూట భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని, 9246939388 నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నాగుల చంద్రశేఖర్,మఠం శివకుమార్ పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ




గంగాధర, ఏప్రిల్ 10 (ఇంద్ర ప్రభ ) : గంగాధర మండలం నారాయణపూర్ గ్రామపంచాయతీలో కళ్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను గ్రామ సర్పంచ్ శ్రీమతి దీకొండ బాబ లక్ష్మి మధు లబ్ధిదారులకు అందజేశారు. బుధవారం మధురానగర్‌లోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మేడిపల్లి సత్యం చేతుల మీదుగా ఈ చెక్కులను అందజేయాల్సి ఉన్నప్పటికీ లబ్ధిదారులు అందుబాటులో లేకపోవడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శుక్రవారం నారాయణపూర్ గ్రామపంచాయతీలో పోతర్ల పద్మ, సుంకే పుష్ప, మ్యాకల శోభ, క్యాదాసి లలిత లకు గ్రామ సర్పంచ్ దీకొండ బాబ లక్ష్మి మధు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి దీకొండ బాబ లక్ష్మి మధులతో పాటు పాలకవర్గ సభ్యులు చిలుముల రాజయ్య, రామడుగు మాధవి, మర్రి ఓదెలు, గుర్రం రమేష్, జడ లావణ్య, పత్తి శంకరమ్మ, అధికారులు

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్నసిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 10,ఇంద్రప్రభ : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని(కేజీబీవీ) జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం విద్యార్థులకు అల్పాహారం ఇచ్చే సమయం కావడంతో... జిల్లా కలెక్టర్ ముందుగా మెనూ చార్ట్ పరిశీలించారు. నేరుగా డైనింగ్ రూమ్ వద్దకు చేరుకొని, ప్లేట్ తీసుకొని విద్యార్థులతో కలిసి టిఫిన్ చేశారు. మెనూ ప్రకారం భోజనం, ఇతర ఆహార పదార్థాలు ఇస్తున్నారా అని ఆరా తీశారు. వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. చదవడం, రాయడం, ప్రణాళిక సిద్ధం చేసుకోవడం తదితర అంశాలపై విద్యార్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచనలు చేశారు. మంచిగా చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని చెప్పారు.

# పిల్లల ఆరోగ్యం కోసం పౌష్టికాహారం ఎంతో అవసరం

## రంగారావుపల్లి గ్రామ సర్పంచ్ దాసరి శంకరయ్య



గంగాధర, ఏప్రిల్ 10 (ఇంద్ర ప్రభ ) : పిల్లల సంపూర్ణ ఆరోగ్యం కోసం పౌష్టికాహారం ఎంతో అవసరమని గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామ సర్పంచ్ దాసరి శంకరయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రంగారావుపల్లి అంగన్వాడి కేంద్రంలో విలేజ్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లులకు పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి సరైన పోషకాహారం ఎంతో అవసరమని అధికారులు వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల భాగంగా చిన్నారులకు బట్టలు, కోడిగుడ్లు, బాలమృతం వంటి పోషకాహార పదార్థాలను గ్రామ సర్పంచ్ దాసరి శంకరయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. గ్రామంలో ప్రతి కుటుంబం పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని తల్లులకు పిల్లల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి శంకరయ్యతో పాటు ఉపసర్పంచ్ ధ్యావ బహదూర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి మౌనిక, అంగన్వాడి టీచర్ జంగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో... పదివేల పదహారు రుపాయలను అందజేసిన కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతిరెడ్డి



రాజన్నసిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 10,ఇంద్రప్రభ : వేములవాడ మున్సిపల్ పరిధి, శాత్రాజ్‌పల్లి గ్రామంలో....శుక్రవారం రోజున జరిగిన వివాహ వేడుకలో... 2వ వార్డు కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతిరెడ్డి నూతన దంపతులకు పెళ్లికానుకగా 10,016/-రూ. (పదివేల పదహారు రుపాయలు)లను అందజేశారు. గడ్డం అంతగిరి--రాజేశ్వరి దంపతుల కుమార్తె అఖిల వివాహానికి హాజరైన కౌన్సిలర్, ఈ సందర్భంగా తమ వంతు సహాయం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...తమ వార్డు పరిధిలో జరిగే ప్రతి ఆడబిడ్డ వివాహానికి 10,016/-రూ.(పదివేల పదహారు రుపాయలు)లను అందజేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అస్సోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, గుడిసెశంకర్(ఏజెంట్),మెట్ట దేవానంద్,రేగుల రాజేశం, భుపేందర్ రెడ్డి,చల్ల చంద్రయ్య,గుడిసె నాగరాజు,గుడిసె దాసు,సుద్దాల బాలయ్య,మల్లారపు తిరుపతి, విక్కుర్తి సాయి,సందరగిరి ప్రకాశ్,బావండ్ల శ్రీనివాస్,గుడిసె శంకర్,లింగంపల్లి అంజయ్య,గుండు రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# చౌడలమ్మ జాతర మహోత్సవంలో... రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 10,ఇంద్రప్రభ : కొనరావుపేట మండలం, కొండాపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ చౌడలమ్మ తల్లి జాతర మహోత్సవంలో.... రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న విప్, ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనం గావించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ....గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలైన ఇలాంటి జాతరలు గ్రామాల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,



# అక్షరాభ్యాసం

ఇంద్ర ప్రభ పెగడపల్లి ఏప్రిల్ 10 జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నామాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-2 లో సర్పంచ్ చిర్ర రజిత-రమణాకర్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ చిర్ర రజిత-రమణాకర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే పిల్లలకు అక్షరాభ్యాసం ద్వారా విద్యకు బలమైన పునాది పడుతుందని చదువుపట్ల ఆసక్తి పెరిగితే వారిభవిష్యత్ మరింత ఉజ్వలంగా మారుతుందని అన్నారుఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు రాధ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా పిల్లి కనకయ్య నియామకం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులతో జిల్లా పదవి



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 10,ఇంద్రప్రభ : రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా వేములవాడ అర్బన్ మండలం, రుద్రవరం గ్రామానికి చెందిన పిల్లి కనకయ్య నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ప్రతిపాదనల మేరకు, ఈ నియామకం తక్షణమే అమలులోకి వచ్చిందని ప్రకటించారు. ?ప్రస్తుతం వేములవాడ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న పిల్లి కనకయ్య, తన పదవీ కాలంలో... అర్బన్ మండల వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి విశేషమైన కృషి చేశారు. కార్యకర్తలను సమన్వయం చేస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీకి బలమైన పునాది వేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయన సేవా దృక్పథాన్ని, పార్టీ పట్ల ఉన్న అంకితభావాన్ని గుర్తించిన అధిష్టానం ఈ కొత్త బాధ్యతలను అప్పగించింది. తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు, జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ అదే స్ఫూర్తితో పని చేస్తూ, జిల్లాలో పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా పిల్లి కనకయ్య హామీ ఇచ్చారు. పిల్లి కనకయ్యకు జిల్లా స్థాయి పదవి దక్కడం పట్ల వేములవాడ పట్టణ, అర్బన్ కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీగా

## శభాష్ పల్లి మాజీ సర్పంచ్ పండుగ ప్రదీప్ నియామకం



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 10,ఇంద్రప్రభ : జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నాయకుడు, శభాష్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ పండుగ ప్రదీప్ కు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం దక్కింది. ప్రదీప్ అంకితభావాన్ని, నిరంతరం ప్రజల్లో ఉండే ఆయన తత్వాన్ని గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం, ఆయన్ను రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ ) సెక్రెటరీగా నియమించింది. ?ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ సిఫార్సు మేరకు, ప్రదీప్ సమర్థతను పరిగణనలోకి తీసుకుని ఈ కీలక బాధ్యతలను అప్పగించారు.?శభాష్ పల్లి గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన కాలంలో ప్రదీప్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి,అందరి ప్రశంసలు పొందారు. సామాన్య కార్యకర్తలకు అండగా ఉంటూ, వేములవాడ అర్బన్ మండలంలో కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించడంలో... ఆయన పోషించిన పాత్ర వెలకట్టలేనిది. ఆయనకున్న ప్రజా బలం మరియు పార్టీ పట్ల ఉన్న అంకితభావమే నేడు జిల్లా స్థాయి పదవిని తెచ్చిపెట్టాయి. ?తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రదీప్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్తగా ఉన్న నాకు జిల్లా స్థాయి పదవిని ఇచ్చి గౌరవించిన విప్ ఆది శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ కి రుణపడి ఉంటానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే నా లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పండుగ ప్రదీప్ నియామకం పట్ల జిల్లా కాంగ్రెస్ శ్రేణులు మరియు శభాష్ పల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మన ఇసుక వాహన విధానంపై తహసీల్దార్లు, మైనింగ్, వివిధ శాఖల అధికారులతో సమీక్ష

## మన ఇసుక వాహనం విధానాన్ని వినియోగించుకోవాలి

## నిర్మాణదారులు మన ఇసుక వాహనం వెబ్సైట్, అప్లికేషన్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ - 10, ఇంద్రప్రభ : రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వం ఇసుక తరలింపులో పారదర్శకత కోసం అమలు చేస్తున్న మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానాన్ని గృహ, ప్రభుత్వ పనుల నిర్మాణదారులు వినియో గించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం, మొబైల్ అప్లికేషన్, ఇసుక బుకింగ్స్ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మైనింగ్ అధికారి, తహసీల్దార్లు, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారితో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం, మొబైల్ అప్లికేషన్ ఎన్ని బుకింగ్స్ వచ్చాయి అనే అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సెంటర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన మన ఇసుక వాహనం వెబ్సైట్, అప్లికేషన్ లో ఇందిరమ్మ ఇండ్లు, సొంత గృహ, ప్రభుత్వ పనుల నిర్మాణదారులు జిల్లాలోని 15 ఇసుక రీచ్ ల నుంచి ఇసుక బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. నిర్ణీత పత్రాలు జత చేసి.. ఆన్లైన్ విధానం ద్వారా సులభంగా బుకింగ్ చేసుకునే వీలు ఉందని వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇసుక తరలింపులో నేరుగా కూపన్లు ఇచ్చే విధానం నుంచి ఆన్లైన్ ద్వారా పొందే విధానం అమలు చేస్తున్నామని వివరించారు. మన ఇసుక వాహనం విషయమై సమాచారం, వివరాలు తెలుసుకునేందుకు టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉందని, 040- 23120421/ 83339 23732 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు. అలాగే మెయిల్ ఐడీ ప్తవశ్రీజూనవంన్.ంఎఆజఎఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ ఉందని తెలిపారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అధికారి జారీ చేసిన ధృవపత్రం జత చేయాలని, ఇతర ఇంటి నిర్మాణానికి సంబంధిత పంచాయతీ కార్యదర్శి లేదా సంబంధిత అధికారి జారీ చేసిన ఇంటి నిర్మాణ అనుమతి పత్రాలు, ప్రభుత్వ పనులకు సంబంధిత కార్య నిర్వహణ ఇంజనీర్ జారీ చేసిన అనుమతి పత్రం జత చేయాలని సూచించారు. నిర్మాణదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు, తహసీల్దార్లు, ఇసుక రీచ్ ఆఫీసర్ తమ ఆన్లైన్ లాగిన్లోకి వచ్చిన ఇసుక బుకింగ్స్ ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పరిశీలించాలని, ఇసుక తరలించేందుకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ పనుల కోసం ఆయా నిర్మాణదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేలా ఇంజనీర్లు సూచనలు చేయాలని సూచించారు. ప్రతి నిర్మాణ పనికి ఇసుక కోసం ఆన్లైన్ లోనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ఆర్ అండ్ బీ, నీటి

# వెలి బతుకుల తొలిపొద్దు, ఆధునిక యుగ వైతాళికుడు...
# మహాత్మా జ్యోతిరావు పూలే






ఏప్రిల్ 11 : జ్యోతిరావు పూలే జయంతి వేములవాడ, ఏప్రిల్ 10, ఇంద్రప్రభ : భారతదేశ వెలి బతుకుల తొలిపొద్దు,ఆధునిక యుగ వైతాళికుడు, దేశ ప్రథమ సామాజిక తత్వవేత్త, గాంధీ కంటే ముందే మహాత్మునిగా జన నీరాజనాలందుకున్న విశిష్టమూర్తి జ్యోతిరావు పూలే. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడైన జ్యోతిరావ్ గోవిందరావ్ పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11 న జన్మించాడు. ఆయన తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయలు అమ్మేవాడు. కాలక్రమేణా పీష్వా పరిపాలనా కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారి ఇంటిపేరు పూలేగా మార్పు చెందింది. పూలేకి సంవత్సరం వయసు రాకుండానే తల్లి తనువు చాలించింది. ఏడు సంవత్సరాల వయసులో పూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించాడు. తర్వాత చదువు మానివేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవాడు. అతి తక్కువ కాలం పాఠశాలకు వెళ్లినప్పటికీ పూలేకి పుస్తక పఠనం పట్ల ఆసక్తి ఎక్కువ. ప్రతిరోజూ నిద్రకుపక్రమించే ముందు లాంతరు వెలుతురులో చదువుకునేవాడు. జ్యోతిరావు కు చదువు పట్ల ఆసక్తిని గమనించిన ఒక ముస్లిం టీచర్, ఇంటి పక్కనే ఉండే ఒక క్రైస్తవ పెద్దమనిషి జ్యోతిరావు తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారు. ఆయన 1841లో స్కాటిష్ మిషన్ పూణేలో నడుపుతున్న పాఠశాలలో చేర్పించాడు. సదాశివ భిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణునితో పూలే పరిచయం జీవితకాలం స్నేహంగా మారింది. చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాల జ్ఞానాన్ని సంపాదించాడు. జ్యోతిరావుకు చిన్నప్పటినుండే శివాజీ అంటే అభిమానం ఎక్కువ. శివాజీ, జార్జి వాషింగ్టన్ ల జీవిత చరిత్రలు ప్రభావితం చేయడం వల్ల దేశభక్తి, నాయకత్వ గుణాలు అలవాటయ్యాయి. థామస్ రచించిన 'మానవ హక్కులు' పుస్తకం అతని ఆలోచనలను ప్రభావితం చేసింది. అమెరికా స్వాతంత్ర్య పోరాటం అతనిని ప్రభావితం చేయడమే కాకుండా మానవత్వం విలువలైన స్వేచ్ఛ, సమానత్వం గురించి లోతుగా ఆలోచింపజేసింది. గులాంగిరి, పూణేసత్యశోధక సమాజ నివేదిక, తృతీయ రత్న, చత్రపతి శివాజీ, రాజ్ భోంస్లే యాంచ, విద్యాకాథాతిల్, బ్రాహ్మణ పంతోజి మొదలైన మహాత్మా పూలే ముఖ్య రచనలు. 13 ఏళ్ల ప్రాయంలో జ్యోతిరావు కి 9 సంవత్సరాల సావిత్రితో వివాహం జరిగింది. విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత ఆయన తన కుటుంబ వ్యాపారమైన పూల వ్యాపారం ప్రారంభించాడు. 1848 లో జరిగిన తన బ్రాహ్మణ స్నేహితుడి వివాహంలో పూలే బీసీ 'మాలి' కులానికి చెందిన వాడవడం వల్ల కుల వివక్షకు గురయ్యాడు. ఆ క్షణం నుండి కుల వివక్షకై పోరాడాలని నిర్ణయించుకున్నాడు. కుల విధానంలో బ్రాహ్మణులను విమర్శించడమే కాకుండా సమాజంలో వారి ఆధిపత్యాన్ని వ్యతిరేకించాడు. జ్ఞాన సంపదకు అందరికీ అవకాశం ఇవ్వకపోవడాన్ని ఆయన అభ్యంతరం తెలిపాడు. బ్రాహ్మణ అధిపత్యాన్ని వ్యతిరేకించాల్సిందిగా సామాన్యుల్ని ప్రోత్సహించాడు. సమాజంలో సగభాగం గా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించాడు. అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మాడు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపాడు. 1848 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించారు. ఈ పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం అంటరాని వారికి కూడా బోధించవలసి రావడంతో ఉపాధ్యాయులెవరూ ముందుకు రాలేదు. చివరకు పూలే తన భార్య సావిత్రి సహాయంతో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశాడు. పాఠశాల నిర్వహణలో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. కొంతకాలం పాఠశాలను నిర్వహించలేక మూసివేశాడు. అయినా పట్టువదలక తన మిత్రులైన గోవింద్, వల్వేకర్ ల సాయంతో పాఠశాలను పునః ప్రారంభించాడు. క్రమంగా ఆదరణ పెరగడంతో 1851 - 52 లో మరో రెండు పాఠశాలలు స్థాపించాడు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేయడాన్ని పూలే విమర్శించేవాడు. ఆనాడు సమాజంలో బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరిగేవి. ముసలివారికిచ్చి పెళ్లి చేయడం వల్ల చిన్నతనంలోనే మహిళలు వితంతువులయ్యే వారు. వీరు మళ్లీ పెళ్లి చేసుకోవడానికి సమాజం అంగీకరించేది కాదు. అందువల్ల వితంతు పునర్వివాహాల గురించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాడు. స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించాడు. 1864 లో 'బాలహత్య ప్రతిబంధక్ గృహ' స్థాపించి వితంతువులైన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడు. దేశంలోనే ఇటువంటి కేంద్రం స్థాపించడం ఇదే మొదటిసారి. 1872 లో ఈ కేంద్రంలో జన్మించిన ఒక బ్రాహ్మణ కుమారుడిని పూలే దత్తత తీసుకున్నాడు. 1873 సెప్టెంబర్ 24న సత్య శోధక సమాజాన్ని పూలే స్థాపించాడు. దేశంలోనే ఇది మొట్టమొదటి సంస్కరణోద్యమం. శూద్రులను బ్రాహ్మణ చెర నుండి కాపాడటమే ఈ ఉద్యమ ముఖ్య ఉద్దేశం.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం.
## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

**జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు.**



(ఇంద్రప్రభ),కోరుట్ల,ఏప్రిల్,(10) కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం శుక్రవారం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మార్క్ పెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల గంగాధర్ వసంత లతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తుందని అందులో భాగంగానే కోరుట్ల మార్కెట్ యార్డులో శుక్రవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు.కావున రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించుకొని మద్దతు ధర పొందాలని సూచించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రైతుల పక్షపతి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం అనునిత్యం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించుకొని మద్దతు ధర పొందాలని దళారులకు అమ్మి మోసపోవద్దని అన్నారు

## శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న
## సినీ నటుడు సాయి ధర్మ తేజ్...



వేములవాడ, ఏప్రిల్ 10, ఇంద్రప్రభ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం అయిన శ్రీ భీమేశ్వర స్వామివారిని ప్రముఖ సినీ నటుడు సాయి ధర్మ తేజ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో కోడె మొక్కును చెల్లించుకున్నారు. పూజల అనంతరం ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.దర్శనం అనంతరం సాయి ధర్మ తేజ్ మాట్లాడుతూ, వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. తనకు ఆలయ అధికారులు, పోలీసులు, పాత్రికేయ మిత్రులు సహకరించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారి ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని, స్వామి దర్శనం అనంతరం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.

## భార్య, ఇద్దరు పిల్లల మృతికి కారణమైన నిందితుడు అరెస్ట్...

**- 14 ఏళ్లుగా పరారీలోనే.. అరెస్టు, రిమాండ్**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



సిరిసిల్ల, ఏప్రిల్ 10, ఇంద్రప్రభ : భార్య, ఇద్దరు పిల్లల మృతికి కారణమైన నిందుతుడు 14 ఏళ్లుగా పరారీలో ఉండగా, ఎట్టకేలకు అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పేర్కొన్నారు. శుక్రవారం కేసు వివరాలు ఎస్పీ వెల్లడించారు. ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లి గ్రామానికి చెందిన బోయిని ఆంజనేయులు (27), తండ్రి బాల నరసయ్య, 2007లో భాగ్యలక్ష్మిని వివాహం చేసుకున్నాడు.వీరికి ఇద్దరు కుమార్తెలు శ్రీనిధి (5), నైపున్య (2) ఉన్నారు. 2012లో భాగ్యలక్ష్మి మూడవసారి గర్భవతిగా ఉన్న సమయంలో, మళ్లీ అమ్మాయి పుడుతుందని అనుమానంతో భర్త ఆంజనేయులు, అత్తమామలు ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించాడు. ఈ వేధింపులను భరించలేక భాగ్యలక్ష్మి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకుంది.ఈ ఘటనపై 2012లో ఆంజనేయులుపై కేసు నమోదు కావడంతో అప్పటి నుండి ఆంజనేయులు పరారీలో ఉండగా దీంతో న్యాయస్థానం అతనిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. జిల్లా టాస్క్ ఫోర్స్, ముస్తాబాద్ పోలీసులు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా హైదరాబాద్లో అదుపులోకి తీసుకొని నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

# నిర్మాణ పనులు పరిశీలన



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 10 రాయికల్ మండలం ఉప్పుమడుగు గ్రామంలో 4 కోట్ల తో చేపట్టిన కస్తూర్బా పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి,గ్రామంలో 10 లక్షలతో మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ వెంట ఎంపీడీవో చిరంజీవి ఐజు మిలింద్ సర్పంచ్ రోజా ఉప సర్పంచ్ గంగాధర్ ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి మండల నాయకులు కోల శ్రీనివాస్ రవీందర్ రావు ఏనుగు మల్లారెడ్డి సంధ్యారాణి సురేందర్ నాయక్ ాజు ప్రసాద్ మాజీ సర్పంచ్ ముత్తన్న మండల గ్రామ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
## సన్నబియ్యం పంపిణీ పరిశీలన



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -10, ఇంద్రప్రభ : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్ లో ఉన్న చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి.. ఆన్లైన్ లో లబ్ధిదారుల వివరాల నమోదు .. సన్న బియ్యం పంపిణీని పరిశీలించారు. ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేయాలని ఇప్పటికే అన్ని చౌక ధరల దుకాణాలకు అందించింది. ఈ సందర్భంగా పలువురు రేషన్ కార్డుల లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఇప్పటిదాకా ఎందరు లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకువెళ్ళారు పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రేషన్ డీలర్ ను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. పరిశీలనలో సిరిసిల్ల డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## భారతీయ వైద్య విధానం ప్రపంచానికి ఆదర్శం :
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ :

మంచిర్యాల ఏప్రిల్ 10, సత్యం స్టాఫ్ రిపోర్టర్ ( ఇంద్రప్రభ న్యూస్ ) : భారతీయ వైద్య విధానం ప్రపంచానికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా ఆయుష్ వైద్య శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రోగ్రాం అధికారులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచానికి భారతీయ వైద్య విధానం ఆదర్శంగా నిలిచిందని, ఎన్నో రకాల వైద్య పద్ధతుల ద్వారా వ్యాధులను నయం చేసే విధానాలను అవలంబించడం జరుగుతుందని తెలిపారు. భారతీయ వైద్య వ్యవస్థలో హోమియో, ఆయుర్వేదం, యునాని, యోగ వంటి అనేక పద్ధతులలో వ్యాధులను నయం చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. కీళ్ల నొప్పులు, మధుమేహం, రక్త పటు వంటి దీర్ఘకాలిక వ్యాధులను హోమియోపతి, న్యాచురోపతి, యోగ వంటి విధానాల ద్వారా నియంత్రించవచ్చని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆయుష్ వైద్యులు అందుబాటులో ఉన్నారని, ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అతి సాధారణ ఖర్చులతో ప్రకృతికి దగ్గరగా యోగ, ఫిజియోథెరపీ ద్వారా అందించే చికిత్సకు మంచి ఫలితాలు లభిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, గ్రామీణ స్థాయి నుండి పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని, మన జిల్లాను పరిశుభ్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు సరికాదు
## వార్డు సభ్యుల వివరణ



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 10రాయికల్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక లో కొన్ని పత్రికల్లో ఐదు లక్షలు కొట్టు కో ఆప్షన్ పట్టు అనే వార్తలు మమ్మల్ని చాలా బాధిస్తుందని రాయికల్ పట్టణ వార్డు సభ్యులు అన్నారు మున్సిపల్ లో ఐదు గురూ సభ్యులు ఉన్న బీజేపీ కౌన్సిల్ సభ్యులు గా మేము ఎవరి దగ్గర డబ్బులు తీసుకొని మద్దతు ఇచ్చే ఉద్దేశం లేదు అని అలాగే గతం లో వార్డ్ సభ్యురాలుగా అనుభవం ఉన్న సౌమ్యురాలు ని అభ్యర్థి గన్నవరం శ్రీలత గారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామనని మిగతా వారి ఎన్నికలో పార్టీ అధిష్టాన అనుసారం మేము మెదలుతామని ఎటువంటి రాజకీయ ఒత్తిడి మాపై లేదని ఈ సందర్భంగా పట్టణ ప్రజలకి అలాగే పాత్రికేయ మిత్రులకి ఈ ప్రకటన ద్వారా తెలుపుతున్నాం మా అధిష్టానం నిర్ణయించిన మిగతా సభ్యులకి మద్దతు ఇవ్వడం ఇవ్వకపోవడం ఉంటుంది అని అలా అని ఎవ్వరి వద్ద డబ్బులు డిమాండ్ చేసి మద్దతు తెలిపే ఉద్దేశం బీజేపీ కౌన్సిలర్లు గా మాకు లేదు అని తెలుపుతున్నాం పాత్రికేయ మిత్రులు దయచేసి తప్పుడు ఊహాగానాల మాటలని ప్రచురించవద్దని కోరుతున్నాను మున్సిపల్ అభివృద్ధికోసం మా ప్రతిపక్ష హోదాని ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని సమస్యలపై పోరాడుతామని ఈ సందర్భంగా తెలుపుతున్నాం. ఇట్టి కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు కూర్మ మల్లారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు చిన్న ధర్మపురి పుర్రె శ్రీధర్ కునరపు మానస వేముల మౌనిక. తోపరపు ప్రశాంతి భూమేష్ సురేష్ రాము సుమన్ అల్లేనర్సయ్య అంది శంకర్ శ్రీనివాస్ కిషోర్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

## రైతులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం..

**ఆర్థికంగా ఇబ్బంది ఉన్న రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం..**

**జీవన్ రెడ్డి పార్టీ మారడం వ్యక్తిగత విషయం..**

**కాంగ్రెస్ పార్టీకి లక్షలాదిమంది కార్యకర్తలు ఉన్నారు..**

**2029లో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి..**

**రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..**



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 10 కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర ప్రకటించడం తప్ప కొనుగోలు విషయంలో రాష్ట్రానికి ఎలాంటి సహకారం అందించడం లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కోరుట్ల, మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ లలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని మంత్రి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రైతులు పంట మార్పిడిలో భాగంగా జగిత్యాల జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కజొన్న సాగు చేశారని మంత్రి తెలిపారు. రైతులు పండించిన మొక్కజొన్న పంటలు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని మంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రూ. 2400 క్వింటాల్ మక్కలు కొనుగోలు చేస్తున్నామని మంత్రి వివరించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజోన్న కొనుగోలు కేంద్రాలతో రాష్ట్ర ప్రభుత్వంపై సుమారు రూ. 500 కోట్ల భారం పడుతుందని మంత్రి తెలిపారు. ప్రజల కోసం బాధ్యతగా పనిచేస్తున్న ప్రభుత్వం కనుక రైతుల కోరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కోరుట్ల నియోజకవర్గంలోని నాలుగు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రైతులు ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా మొక్కజొన్నలు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని మంత్రి సూచించారు. పార్టీ మారడం జీవన్ రెడ్డి వ్యక్తిగత నిర్ణయం..మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీ మారడం ఆయన వ్యక్తిగత విషయమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అనేక సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి ఉన్న అనుబంధం నేపథ్యంలో పార్టీ మారవద్దని రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు తో పాటు తో పాటు పలువురు ఎమ్మెల్యేలు స్వయంగా కలిసి పార్టీ మారవద్దని కోరినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. వందేళ్ళ చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకి లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలోనే శ్రీశైలం, నాగార్జునసాగర్, శ్రీ రామ్ సాగర్ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మించమని మంత్రి గుర్తు చేశారు.2014 ఎన్నికల మేనిఫెస్టోలో కేసీఆర్ అనేక హామీలు ఇచ్చి మర్చిపోయారని మంత్రి అన్నారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ఒక్క హామీని కేసీఆర్ నిలబెట్టుకోలేదని మంత్రి ఆరోపించారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామన్నారని కానీ ఏనాడు దళితులను కేసీఆర్ పట్టించుకోలేదని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసి తీరుతామని తీరుతామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అండతో 2029లో సైతం రేవంత్ రెడ్డి గారు రాష్ట్ర ముఖ్యమంత్రి అవుతారని మంత్రి అడ్లూరి తెలిపారు.రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులతో పాటు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ రాష్ట్రంలో గోదాముల్లో నిల్వ ఉన్న బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వంతో చేయించాల్సిన పనులను పక్కనపెట్టి రాష్ట్ర ప్రభుత్వంపై నిత్యం బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు
## అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం..
### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 10 ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం..ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు సమతౌల్య ఆరోగ్యానికి హోమియోపతి ఉత్తమమైన మార్గమని మానవుని జీవన విధానం లో యోగ భాగం కావాలని భారతదేశ సనాతన వైద్యం హోమియోపతీ అని ఆయన అన్నారు ప్రపంచంలో మొదటి కటరాక్ట్ చికిత్స చేసింది సుశ్రుతుడు..రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం.ఇస్తున్నామని.ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు జగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలోప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆయుష్ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ హోమియోపతి దినోత్సవం ఆయుష్ డే కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు.అంతకుముందు హోమియోపతి వైద్య సృష్టి కర్త డా. సి. ఎఫ్. ఎస్. హెన్మాన్ జయంతి ని పురస్కరించుకుని వారి చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,ఐఎఫ్ట్రశీ సుజాత,డిప్యూటీ ఎఫ్ట్రశీ శ్రీనివాస్, సూపరిండెంట్ డా.కృష్ణ మూర్తి,మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.సునీల్,,డా.నరేష్,కౌన్సిలర్ లు ప్రశాంత్ రావు, దుమాల రాజ్ కుమార్,సర్పంచ్ మోహన్ రెడ్డి,ూశీ మెప్మ శ్రీనివాస్,నాయకులు కోటేశ్వర రావు, ప్రవీణ్ రావు,నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకిచ్చిన హామీలన్నీ అటకెక్కించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## - బిజెపి నాయకులు మామిడిపల్లి ప్రసాద్

ఇంద్రప్రభ, రాయికల్, ఏప్రిల్ 09: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో చేర్చి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడినాక కాంగ్రెస్ మోసపూరిత హామీలన్నీంటిని అటకెక్కిచ్చిందని ఎండపల్లి మండల బిజెపి నాయకులు మామిడిపల్లి ప్రసాద్ ఆరోపించారు. అంబేద్కర్ అభయ హస్తం కింద దళితులకు జీవనోపాధి కోసం 12 లక్షలు అందిస్తామని, మహాలక్ష్మి పథకంలో 18 సం. దాటిన మహిళలందరికీ నెలకు రూ.2500 అందిస్తామని, అలాగే సామాజిక భద్రత పింఛన్లు వృద్ధులకు, వితంతువులకు రూ.4000, వికలాంగులకు రూ.6000 పంపిణీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటిన తాత్సారం చేస్తూ పేద ప్రజలకు మొండి "చేయి" చూపే ఆలోచనల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా ప్రజా పాలనలో మాది రైతు సంక్షేమ ప్రభుత్వమని వేదికలపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే మంత్రులు వ్యవసాయ భూమిలేని కూలీలకు రూ.12000 ఏడాదికి అందజేస్తామని చెప్పి ఇంతవరకు ఏ ఒక్క కుటుంబానికి అందజేశారో రాష్ట్ర మంత్రులు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని మామిడిపల్లి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# యోగా రోజు సాధన చేయాలి

## యోగాసనాలు, ధ్యానంతో ఎన్నో ఉపయోగాలు

## జీవితంలో భాగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య ఉత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో యోగాపై అవగాహన కార్యక్రమం



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -10, ఇంద్రప్రభ : రోజూ యోగా సాధన చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆయుష్ విభాగం ఇతర శాఖల సంయుక్త భాగస్వామ్యంతో యోగాపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం యోగా గురువు యోగాసనాలు వేయించి, ధ్యానం చేయించారు ధ్యానం, యోగాసనాలతో కలిగే లాభాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12 వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రోగ నిర్ధారణ పరీక్షలు, వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపడుతున్నామని వెల్లడించారు. మన దేశంలో పతంజలి యోగాను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.ప్రతి ఒక్కరూ రోజూ అరగంట నుంచి గంట సమయం పాటు వ్యాయామం, యోగా సాధన చేయాలని పిలుపునిచ్చారు. దీంతో శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. దీంతో రోజు వారి పనితీరు, వృత్తి నిర్వహణకు ఉపయోగపడుతుందని తెలిపారు. యోగా జీవితంలో భాగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నో శారీరక రుగ్మతలు యోగాసనాలు, ధ్యానం సాధనతో దూరమవు తాయని చెప్పారు. యోగా అంటే జీవన విధానమని పేర్కొన్నారు.యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం ఇతర అన్ని వివరాలతో ఆన్లైన్లో కూడా ఎన్నో వీడియోలు, గురువుల ద్వారా నేర్చుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్ కేంద్రాల్లో వీటిపై అవగాహన, శిక్షణ అందిస్తారని వెల్లడించారు. వైద్యులు చికిత్స, మందులతో పాటుగా యోగాసనాలు, ధ్యానం, ప్రాణాయామంతో ఎన్నో ఉపయోగాలు అని ఉన్నాయని చెబుతున్నారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఆయుష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ముఖ్య అతిథులను సన్మానించారు.

కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, డీవైఎస్ఓ రాందాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# సత్రం స్థలం పై జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలి

## ఎమ్మార్పీఎస్ డిమాండ్



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 9 జగిత్యాల పట్టణ కేంద్రంలోని అక్రమంగా నిర్మించబడ్డ సర్దార్ వల్లభాయ్ సత్రం జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేశారు జగిత్యాల పట్టణ కేంద్రంలో గాంధీనగర్ మాదిగ సంఘ భవనంలోపట్టణ అధ్యక్షులు బొల్లారపు దివాకర్. మాదిగ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది ప్రెస్ మీట్ లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం మాదిగ హాజరై మాట్లాడుతూ చాలా పట్టణ కేంద్రంలో నీ సర్దార్ వల్లభాయ్ పటేల్ సత్రం ప్రజలకు సంబంధించిన ప్రభుత్వ ఆస్తిని వైశ్య సంఘం కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టడాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం ఇట్టి విషయంలో జిల్లా కలెక్టర్ గారు మరియు మున్సిపల్ కమిషనర్ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అక్రమంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ హోం శాఖ కేంద్రమంత్రిమంత్రివర్యులు పేరు మీద ఉన్నటువంటి జగిత్యాల పట్టణ ప్రజలు చందలు జమ చేసి దాదాపు 40 సంవత్సరాల క్రితం ప్రజలు వ్యాపారస్తులు కూలి పని చేసుకు వారు కొనసాగించి విశ్రాంతి కొరకు ప్రజల చందాలు జమ చేసుకొని కొనుగోలు చేసినటువంటి వైశ్యులు సంఘం వారు కబ్జా చేసి షాపింగ్ కాంప్లెక్స్ అక్రమంగా నిర్మించడం జరిగింది గత మున్సిపల్ కమిషనర్ గంగాధర్ గారి వద్దకు వైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ గారు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు ఈ పాస్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే దరఖాస్తు పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ గారు మరియు సైడ్ ఇన్స్పెక్టర్ దరఖాస్తును పరిశీలించిన తర్వాత దరఖాస్తు తిరస్కరించి ప్రభుత్వ ల్యాండ్ గా గుర్తించడం జరిగింది ఇట్టి విషయంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్ట రాదని ఉప్పల్ కమిషనర్ గారు చెప్పడం జరిగింది మళ్లీ అదే వైశ్య సామాజిక వర్గానికి చెందిన కమిషనర్ నియమించి అదే సమయంలో మున్సిపల్ చైర్మన్ గా వైశ్య సామాజిక వర్గానికి చెందిన గోలి శ్రీనివాసులు నియమించి వైశ్య సంఘం అధ్యక్షుడిగా కొనసాగిన సమయంలో అక్రమంగా పర్మిషన్ ఇప్పించుకొని వైశ్య సంఘం అధ్యక్షులు అక్రమ నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది ఇట్టి విషయంలో స్థానిక ఎమ్మెల్యే గారు అదే సమయంలో ఎమ్మెల్సీ కొనసాగినటువంటి జీవన్ రెడ్డి గారు నిర్లక్ష్యం వహించడం వల్లే కోట్లాది రూపాలు విలువచేసే ప్రభుత్వ ల్యాండ్ వైశ్యులు అక్రమంగా కబ్జా చేసి అక్రమంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడం జరిగింది చిట్టి విషయంలో జిల్లా కలెక్టర్ గారు దృష్టి సారించి అక్రమ నిర్మాణం పై విచారణ చేపట్టి అక్రమంగా కబ్జా.చేసిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరికిషన్ మాదిగ ఎమ్మార్పీ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె.అనిల్ మాదిగ జిల్లా కార్యదర్శి సంగెపు ముత్తు మాదిగ జిల్లా ప్రచార కార్యదర్శి మీసాల సాయిలు మాదిగ జగిత్యాల నియోజకవర్గ కన్వీనర్ అయితే మన కోడేటి సునీల్ మాదిగ బోనగిరి లక్ష్మణ్ మాదిగ మారంపల్లి శంకర్ మాదిగ రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# కార్యదర్శులకు - కారొబార్ లకు మెడమీద కత్తి

### శిక్షణా తరగతులకు వార్డ్ సభ్యులను రప్పించాలని ఇంచార్జ్ ఎంపిడివో ఒత్తిడి

### పని చేయని జిల్లా కలెక్టర్ షెడ్యూల్

### అదనపు కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

### ధిక్కరణ పాలైన డిపివో సూచనలు

### జిల్లాలో చర్చనీయంగా

### బుగ్గారం ఎంపిడివో "అనుమల్ల వాసవి" వైఖరి



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 9 జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని 10 గ్రామాల కార్యదర్శులను, కారొబార్ లను ఇంచార్జ్ ఎంపిడివో అనుమల్ల వాసవి మెడ మీద కత్తి పెట్టినట్లు బెదిరిస్తూ... వార్డ్ సభ్యులను షేకల్లలోని శిక్షణా తరగతులకు తరలించాలని ఒత్తిళ్లు చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ షెడ్యూల్ ను, అదనపు కలెక్టర్ ఆదేశాలను ఆమె ధిక్కరించారు. చివరకు జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ చేసిన సూచనలు కూడా ఆమెకు పనికి రాకుండా పోయాయి. వీటన్నింటినీ ధిక్కరించి వార్డ్ సభ్యులకు ఓరియెంటషన్ శిక్షణా తరగతులు శేఖల్ల రైతు వేదికలోనే ఆమె నిర్వహిస్తున్నారు. బుగ్గారం మండల కేంద్రంలో జరపాల్సిన శిక్షణా తరగతులను ఆమె స్వలాభం కోసం, ఇతర స్వార్థాల కోసం, అవినీతి - అక్రమాల కోసం శేఖల్ల రైతు వేదికలో నిర్వహిస్తున్నారని గత ఆరు రోజులుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. కావాలని ఉద్దేశ్య పూర్వకంగా శనివారం రాత్రి పూట వార్డ్ సభ్యులకు ఎలాంటి సమయ పాలన లేకుండానే సర్క్యులర్ జారీ చేశారు. సోమవారం నుండే శేఖల్ల రైతు వేదిక లో జరుగు శిక్షణా తరగతులకు హాజరు కావాలని అందులో సూచించారు. కానీ అందులో శిక్షణా సమయ పాలన మాత్రం లేదు. బుగ్గారం మండలంలోని చుక్క లతశ్రీ అనే వార్డ్ సభ్యురాలు జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో సోమవారం బుగ్గారం ఎంపిడివో పై చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశారు. షెడ్యూల్ ప్రకారం బుగ్గారం లో జరగాల్సిన శిక్షణా తరగతులను షేకల్లలో నిర్వహించడం ఏమిటని వెంటనే జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ ఆగ్రహించారు. తక్షణమే మండల కేంద్రానికి శిక్షణా తరగతులను తరలించాలని జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ ను ఆదేశించారు. అనుక్షణమే డిపివో బుగ్గారం ఇంచార్జ్ ఎంపిడివో అనుమల్ల వాసవి కి ప్రజా వాణి నుండే ఫోన్ కాల్ చేసి శిక్షణా తరగతులను బుగ్గారం తరలించాలని, జిల్లా కలెక్టర్ ఆదేశించారని వివరించి చెప్పారు. అయినా ఆ మహిళా అధికారిణి అయిన అనుమల్ల వాసవి మాత్రం వారి ఆదేశాలను, ఉత్తర్వులను తుంగలో త్రొక్కారు. జిల్లా కలెక్టర్ షెడ్యూల్ ను భే ఖాతర్ చేశారు. డిపివో సూచనలను సైతం ఆమె లెక్కచేయలేదు. షేకల్లలోనే వార్డ్ సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహించడం చర్చనీయంగా మారింది. ఒక ఇంచార్జ్ మహిళా ఎంపిడివో ఇలా ప్రవర్తించడం పట్ల జిల్లా ఉద్యోగులు, అధికారులు అంతా ముక్కున వేలేసుకుంటున్నారు. ఇక జిల్లా కలెక్టర్ షెడ్యూల్, అదనపు కలెక్టర్ ఆదేశాలు, డిపివో సూచనలు అన్నీ ఏవీ కూడా పనికి రాని చెత్తగా మారడం ఏమిటని జిల్లా ప్రజానీకం, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు ముక్కున వేలేసుకుంటున్నారు.కనీసం బస్ సౌకర్యం, ఆటో సౌకర్యాలు కూడా సరిగా లేని శేఖల్ల రైతు వేదికలో శిక్షణా తరగతులు నిర్వహించడం ఏమిటని శిక్షణకు హాజరైన వార్డ్ సభ్యులు మండి పడుతున్నారు.ఇక చుక్క లతశ్రీ జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో సోమవారం ఇచ్చిన పిర్యాదుపై జిల్లా కలెక్టర్ గానీ, జిల్లా ఉన్నతాధికారులు గానీ ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే....

# విద్యార్థులతో కలిసి.. అల్పాహారం తిన్న జిల్లా కలెక్టర్

## పెద్దూర్ లో ఉన్న కేజీబీవీ ఆకస్మిక తనిఖీ



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -10, ఇంద్రప్రభ : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని(కేజీబీవీ) జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం విద్యార్థులకు అల్పాహారం ఇచ్చే సమయం కావడంతో జిల్లా కలెక్టర్ ముందుగా మెనూ చార్ట్ పరిశీలించారు. నేరుగా డైనింగ్ రూమ్ వద్దకు చేరుకొని.. ప్లేట్ తీసుకుని విద్యార్థులతో కలిసి టిఫిన్ చేశారు. మెనూ ప్రకారం భోజనం, ఇతర ఆహార పదార్థాలు ఇస్తున్నారా అని ఆరా తీశారు. వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. చదవడం, రాయడం, ప్రణాళిక సిద్ధం చేసుకోవడం తదితర అంశాలపై విద్యార్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచనలు చేశారు. మంచిగా చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 9 జీకే రైతు సమన్వయ సమితి ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్ర పరిశోధన ప్రాంతీయ కేంద్ర పొలస కార్యాలయంలో పరిశోధన శాస్త్రవేత్త స్పందన చే చీటీ శిరీష రైతు సమన్వయ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో అధ్యక్షులు గూడూరి స్వామి రెడ్డి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు యిందులోసలహాదారు చీటి సంతోష్ రావు మరియు పరిశోధన శాస్త్ర వేత్త అధికారులు పాల్గొనడం జరిగింది చీటి శిరీష రావు గారు మాట్లాడుతూ రైతులు ఆధునిక పద్ధతి లో సేంద్రీయ వ్యవసాయం చేసిన వారికి తక్కువ పెట్టుబడి తో పంటలు పండించిన రైతులకు ఉత్తమ రైతు అవార్డు లు అందజేయడం జరుగుతుంది అని దీనికి వరి మొక్కజొన్న జొన్నలు గోధుమ మిర్చి కూరగాయలు మరియు ఇతర పంటలు ఆధునిక పద్ధతి లో వేసిన వారిని ఉత్తమ రైతు అవార్డు కూ ఎపింక చేసి జిల్లాలో వారికి అవార్డు లు ప్రధానం చేయడం జరుగుతుంది ప్రభుత్వం రైతుల కష్టాలు అర్థం చేసుకొని వారికి తక్షణమే ఋణ మాఫీ చేసి సకాలములో రైతు బందు ఇచ్చి రైతులకు సబ్సీడి ఋణాలు ఇచ్చి పంట కూ గిట్టు బాటు ధరలు ఇచ్చిఉపాది హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేసి రైతులనూ ఆదుకోవాలి 50 సంవత్సరాలు నిండిన ప్రతి రైతు కూ 5000 ల పెన్షన్ ఇచ్చి దేశానికి అన్నము పెట్టినా రైతూఅన్న నూ జీవిత బీమా ఇచ్చి ఆదుకోవాలి రైతులు పాటించిన పద్ధతులు మాకు రాసి ఇ నెంబర్ కు 9949705185; 7995657789 వాట్సప్ చేసిన చో ఎంపిక చేయబడును అంతే కాకుండా వివిధ సామాజిక సేవలు చేసిన వారికి కూడా ఇవ్వబడును వారు చేసిన సేవలు పేపర్ కటింగ్ లు కానీ ఏమైనా ఆధారాలు వున్నచో వాట్సప్ అశీ కూ పంపిన వారిని గుర్తించి సిల్డ్ శాలువాతో సన్మానిశీచబడును

# ముదిగంటి జితేందర్ రెడ్డి కి నివాళులు



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 9 నక్సలైట్లను ఎదిరించి అసువులు బాసినజాతీయ విప్లవ వీరుడు ముదిగంటి జితేందర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన నాయకులు.నమ్మిన సిద్ధాంతం కోసం, ఆదర్శం కోసం అమరుడైన ముదిగంటి జితేందర్ రెడ్డి మరియు రామన్న గోపన్న చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ రోజు కార్యాలయంలో అమరవీరుల చిత్రపటాలకు నివాళులు అర్పించి వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ మరి ముదిగంటి జితేందర్ రెడ్డి గారు దేశభక్తి ధ్యేయంగా జాతీయతే ఉపిరిగా వారు నమ్మిన సిద్ధాంతం కోసం భారతమాత ఒడిలో ప్రాణాలు అర్పించిన అమర వీరులు అని అన్నారు. ముఖ్యంగా ముదుగంటి జితేందర్ రెడ్డి ాాదీవూ లో చురుకైన విద్యార్థి నాయకుడు గా ఎదిగి 1984 లో దీభూ జాతీయ స్థాయి నాయకుడుగా ఎదిగిన ఘనత జితేందర్ రెడ్డి ది ,తిరుగు లేని నాయకుడు గా ఎదుగుతున్న జితేందర్ రెడ్డి తమ ఉనికికే ప్రమాదం అని భావించిన నక్సలైట్లు 1987ాాజూతీఅశ్రీ 9 న ఆ వీరున్ని బలిగొన్నారు. జితేందర్ భౌతికంగా లేకున్నా మా మనసుల్లో చిరకాలంగా నిలిచే ఉంటాడు అని అన్నారులి. వీళ్ళందరూ దేశభక్తి ధ్యేయంగా జాతీయతే ఉపిరిగా వారు నమ్మిన సిద్ధాంతం కోసం భారతమాత ఒడిలో ప్రాణాలు అర్పించిన అమర వీరులు అని అన్నారు. భౌతికంగా వీరు మన మద్యలో లేకున్నా మా మనసుల్లో చిరకాలంగా నిలిచే ఉంటారు అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుాాజూ రాజు, ముత్యాల రామ్ లింగ రెడ్డి , గంద్ర ప్రసాద్ రావు ,కౌన్సిలర్ అరవ లక్ష్మి, అక్కినపెల్లి కాశీనాదం, చిట్లా గంగాధర్, సింగం గంగాధర్, దోనకంటి రాజేశ్వర్ రావు, వేముల దేవరజం, గంద్ర ప్రవీణ్ రావు, ఎడమల వెంకన్న, మమీదల రాములు, దొనాకంటి గంగాధర్ పటేల్, తునికి అంజన్న, గడాసు భూమన్నా, సిరిపురం గంగారాం, కొత్తకొండ బాలన్న, బషెట్టి ప్రభాకర్, కస్తూరి రాజు తదితరులు పాల్గొన్నారు.లి

# మెట్పల్లి పట్టణ ముస్లిం షాదీఖానా

## నిర్మాణానికి అదనపు నిధుల మంజూరు

## -- జువ్వాడి నర్సింగ్ రావు కి ఘన సన్మానం



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 10 మెట్పల్లి పట్టణంలోని ముస్లిం షాదీఖానా నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి అదనపు నిధులను మంజూరు చేయించుటలో కీలక పాత్ర పోషించిన కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు మెట్పల్లి పట్టణ ముస్లిం సమాజం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయబడినవి. ఈ నిధుల మంజూరుకు ఆమోదం తెలిపిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు తోపాటు మంత్రివర్గ సభ్యులకు మరియు సంబంధిత అధికారులకు మెట్పల్లి ముస్లిం సోదరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా, మెట్పల్లి మార్కజీ ఇంతెజామీ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో, కమిటీ అధ్యక్షులు మరియు సభ్యులు, పట్టణ ముస్లిం ప్రముఖులు కలిసి జువ్వాడి నర్సింగ్ రావు ను సాంప్రదాయ సాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమాజ ఐక్యత, అభివృద్ధి పట్ల ప్రభుత్వ సహకారం పట్ల సంతృప్తి వ్యక్తం చేయబడింది.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, షాదీఖానా నిర్మాణం పూర్తయిన తరువాత మెట్పల్లి పట్టణ ముస్లిం సమాజానికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు

# కుంకుమ పూజలు.

## అమ్మ వారికి ముడుపు సమర్పణ



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 10 శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో, చింత కుంట చెరువు దగ్గర, జగిత్యాల కుంకుమ పూజలు జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 10.04.2026, మాసం, శుక్ల పక్షం, శుక్రవారం లి కాల భైరవ అష్టమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం మరియు అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారుఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, మహిళా సభ్యులు వొడ్నాల లత,గాల్లిపెల్లి సుజాత, మాధురి, రజిత, ప్రసన్న, హర్షిణి, గంగవ్వ. అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శంకు స్థాపన చేసిన యంయల్ ఏ



ఇంద్ర ప్రభ రాయికల్ ఏప్రిల్ 10 రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో 20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి, 10 లక్షలతో మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేసి, గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి ఐజు మిలింద్ సర్పంచ్ బెజ్జంకి మోహన్,ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డి ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి మండల నాయకులు కోల శ్రీనివాస్ రవీందర్ రావు ఏనుగు మల్లారెడ్డి సంధ్యారాణి సురేందర్ నాయక్ాాజు ప్రసాద్ వార్డు సభ్యులు మండల గ్రామ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు బాలామృతం కోడిగుడ్లు పంపిణీ



ఇంద్ర పెగడపల్లి ఏప్రిల్ 10 జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని రాముల పల్లె అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు బాలమృతం కోడిగుడ్లు పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ అమెరిశెట్టి లక్ష్మీనారాయణ ఉప సర్పంచ్ మధుకర్ పంచాయతీ కార్యదర్శి శివకుమార్ అంగన్వాడీ టీచర్ పద్మ ఆయా భూదమ్మ కారొబార్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

Printed, Published and owned by: BONALA RAMADEVI, Printed at: INDHRA PRABHA Printers, H.No: 5-99, ALGUNOOR, mdl : THIMMAPUR, Dist : KARIMNAGAR,
Published From : 9-9-129/2, Ramnagar, KARIMNAGAR. 505002, (Telangana), APTEL\2011\37901, Editor : BONALA THIRUMAL,Cell: 7386493385, Email : indraprabhaknr@gmail.com,